PUBLISHED SIMULTANEOUSLY FROM HYDERABAD & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

DAYAL INK
దయాల్ ఇంక్
BEST FOR ANY QUALITY PENS
DAYALBAGH INK FACTORY
KAKINADA: 4. (A.P.)

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment - హైదరాబాద్ - ఆదివారం - 21-9-1986 - సంపుటం: 73 - సంచిక 168 - పుటలు: 10 - వెల: 90 పైసలు - HYDERABAD EDITION

గూర్ఖాలాండ్‌పై ప్రధాని వ్యాఖ్యలకు జ్యోతిబసు నిరసన

కలకత్తా, సెప్టెంబరు 20:

గూర్ఖాలాండ్ డిమాండ్ గురించి ప్రకటనచేసే ముందు ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ వెనుకాముందు ఆలోచించి వుండాల్సిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు అన్నాడు. ఇలాంటి ప్రకటనలవల్ల సమస్య మరింత సృష్టం కావడమేగాక, పశ్చిమబెంగాల్ ప్రభుత్వానికి చిక్కులు తెచ్చి పెట్టినట్టవుతుందని ఆయన అన్నాడు.

గుర్ఖాలాండ్ ఉద్యమం జాతి వ్యతిరేకం కాదని ప్రధాని చేసిన ప్రకటనవల్ల వేర్పాటు శక్తులను ప్రోత్సహించినట్లయిందని. ప్రధాని ప్రకటనకు పూర్వ వెలిబుచ్చుతూ గూర్ఖా నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ మద్దతు దాడులు పాల్పడుతూ కాల్పినట్టు సమాచారం అందిందని ఆయన విలేకరులకు చెప్పారు.

గూర్ఖా ఫ్రంట్ నాయకులను ప్రోత్సహించడంద్వారా ప్రధాని మరో బింద్రన్ వాలేను సృష్టించదలచుకున్నారా అని శ్రీ జ్యోతిబసు ప్రశ్నించాడు. దేశం పెద్ద ప్రమాదం ఎదుర్కోబోతున్నదని, అయితే ప్రధాని అభిప్రాయం ఎత్తివేత ఈ సమస్యను తమ ప్రభుత్వం ఎదుర్కొంటుందని ఆయన అన్నారు.

ప్రధానికి ఊపిరి సలపని పనులుంటాయని, డార్జిలింగ్‌లో పరిస్థితి గురించి సలహాదారులు ఆయనకు వర్తన సమాచారం ఇస్తూ వుండక పోవచ్చునని ముఖ్యమంత్రి చెప్పారు. కాంగ్రెస్ (ఐ)తో సహా పశ్చిమ బెంగాల్‌లోని అన్ని రాజకీయ పార్టీలు గూర్ఖా ఫ్రంట్ ఆందోళనను జాతి వ్యతిరేకమని ఖండిస్తూ తీర్మానం చేశాయి.

కొండ ప్రాంతాల ప్రజల ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని శ్రీ రాజీవ్‌గాంధీ చేసిన ఆరోపణ గురించి ప్రస్తావించి, డార్జిలింగ్‌ప్రాంతం అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషిని వివరంగా తెలిపే పత్రాన్ని ప్రధానికి, హోంమంత్రికి శుక్రవారంనాడు అందించామని జ్యోతిబసు చెప్పాడు.

గూర్ఖాఫ్రంట్ నాయకుడు శ్రీసుభాష్ గిషింగ్‌తో చర్చలు జరపాలని కేంద్ర హోంమంత్రి శ్రీ బూటాసింగ్ తనను సూచించినట్లు వచ్చినవార్తల గురించి ప్రస్తావిస్తూ, శ్రీ గిషింగ్ హింసాత్మక మార్గం విడనాడేవరకూ తాను అతడిని కలుసుకోబోనని, శ్రీ బూటాసింగ్ కూడా తన వైఖరిని అర్థం చేసుకున్నారని శ్రీ జ్యోతిబసు చెప్పాడు.

రాష్ట్రంలో పరిస్థితి గురించి తన పార్టీ వారు అందిస్తున్న తప్పుడు లెక్కలపై ప్రధాని ఆధారపడటం విచారకరమని అంటూ, పంజాబ్‌లో కంటె బెంగాల్‌లో ఎక్కువ మంది కాంగ్రెస్‌వాదులు హత్య చేయబడ్డారని ప్రధాని చేసిన విమర్శను ఆయన పేర్కొన్నాడు.

ఇళ్ళకు నిప్పు

సిలిగురి, సెప్టెంబర్ 20:

డార్జిలింగ్‌జిల్లాలో జోరబంగో పోలీసు స్టేషను పరిధిలోని పటోంగ్‌బస్తీ, కోటిధార ప్రాంతాలలో 400 మందితో కూడిన గుంపు 56 ఇళ్ళకు నిప్పు పెట్టింది. వీరు గూర్ఖా జాతీయ విమోచన సంఘటనకు చెందినవారని చెప్పబడుతున్నది.

గుంపు అనేక ఇళ్ళను ధ్వంసంచేసి లూటీ చేసింది. ఇక్కడ అధికారులు తెల్పారు. ఈ దాడి జరుగుతుండగానే సమాచారం అందినందువల్ల అనేక ఇళ్ళవాడు అంతకుముందే ఇళ్ళను వదలి పెట్టి పారిపోయాడు.

గత వర్షం దినాలుగా ఈ ప్రాంతంలో సి.పి.ఎం. మద్దతుదారులను జి.ఎన్.ఎల్.ఎఫ్. కార్యకర్తలు బెదిరిస్తున్నారని, వాడ ఈ రెండు ప్రాంతాలలో అనేక ఇళ్ళను జలవంతంగా తలుపులు మూసుగొట్టి లోపలదూరబడి లూటీచేశారని కాననపర్చుడు, సి.పి.ఎం. కార్యదర్శి వర్గసభ్యుడు శ్రీ హెచ్. బి. రాయ్ చెప్పాడు.

22నుంచి నగరంలో సెన్సార్ బోర్డుఆఫీసు ప్రారంభం

హైదరాబాద్, సెప్టెంబరు 20

హైదరాబాద్‌లో సెన్సార్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఈ నెల 22వ తేదీ నుండి పని చేయడం ప్రారంభిస్తుంది.

హైదరాబాద్‌లో సెంట్రల్ బోర్డు ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ప్రాంతీయ కార్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి యేటా తెలుగు, ఇతర భాషలలో హెచ్చు సంఖ్యలో చిత్రాలు నిర్మాణ మవుతున్నందున ఇక్కడి అవసరాల కోసం హైదరాబాదులో ప్రాంతీయ కార్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు ఇక్కడి కార్యాలయ అదనపు రీజనల్ అధికారి కె. రత్నప్రభ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల తమ చిత్రాల సెన్సార్ కోసం నిర్మాతలు తమ దరఖాస్తులను ఆదర్శనగర్‌లోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ప్రాంతీయ కార్యాలయానికి పంపవలసిందిగా ఆమె కోరారు.

ప్రధాని గూర్ఖాలాండ్‌పై చేసిన ప్రకటన అనంతరం వారికి ఎక్కడలేని ధైర్యం వచ్చిందని ఆయన అన్నారు.

రిజర్వేషన్లపై వివిధ పార్టీలకు బాలాగౌడ్ లేఖలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20:

రిజర్వేషన్ల సమస్యగూర్చి తమ అభిప్రాయాలను నిర్దిష్టంగా తెలియచేయాలని ఆం.ప్ర. వెనుకబడిన తరగతుల సంఘం అన్ని రాజకీయ పార్టీలకు లేఖలు వ్రాసినట్లు సంఘం అధ్యక్షుడు పార్లమెంటు సభ్యుడు శ్రీ కాదూరి బాలాగౌడు తెలిపాడు.

ఇవాళ పత్రికా ప్రతినిధులతో శ్రీ బాలాగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించినమేరకు కాంగ్రెస్ పార్టీకికూడా ఇలాటి లేఖను రాసినట్లు చెప్పాడు.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ, శ్రీ గొట్టిముక్కల, శ్రీ కె.పి. శేఖరులు కూడ ఈ సమావేశంలో మాట్లాడుతూ 18వ శాతీయన సంఘం నాయకులను పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీ రమేశ్‌కుమార్‌రెడ్డి అరెస్టు చేసిన విధానాన్ని తీవ్రంగా విమర్శించాడు.

తాము ఒక ప్రైవేటు గృహంలో వుండగా ధర్నా ప్రారంభించక ముందే తమను అరెస్టు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారనీ, కారణాలు తెలుపలేదనీ, తీవ్రమైన పదజాలంతో దూషించాడని వాడు పేర్కొన్నాడు.

ఆ తర్వాత కోర్టులో తమను హాజరుపరచినప్పుడు కూడ ఇన్స్‌పెక్టర్ హాజరవకుండా సబ్ ఇన్స్‌పెక్టరే హాజరయ్యాడనీ, తప్పుడు ఎఫ్.ఐ.ఆర్‌ను దాఖలు చేశారని వాడు తెలుపుతూ దానిపై తాము అంగీకరించక పోవటంతో కోర్టు వారిని అరెస్టు గూర్చి ప్రశ్నించడంతో తమ కేసును వాయిదా వేశారని వివరించాడు.

ప్రభుత్వం వెంటనే రమేష్ కుమార్ రెడ్డిని క్షమాపణ చేయాలని వాడు కోరుతూ ఈ విషయంపై గవర్నర్‌కు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పిస్తామని తెలిపాడు.

పార్లమెంటు సభ్యుడు శ్రీ బాలాగౌడ్ పట్ల వ్యవహరించినతీరుపై లోక్‌సభ స్పీకర్‌కు కూడ విన్నవించ చేస్తామని వాడు చెప్పాడు.

18వ శతాబ్దానికి చెందిన బి.సి. సంఘం జరుపుతున్న ఆందోళనలో రాష్ట్రంలోని పలు పట్టణాలలో తమ కార్యకర్తలు అరెస్టయ్యారనీ, వేవు మంత్రులను, కానన సభ్యులను మెరాచ్ చేస్తామని ఆయన పేర్కొన్నాడు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రస్తుత కార్యక్రమం పూర్తయిన తర్వాత రాష్ట్ర వర్కింగ్ కమిటీ పరిస్థితిని సమీక్షించి తీసుకోవలసిన చర్యలు గూర్చి చర్చిస్తామని శ్రీ బాలాగౌడు చెప్పాడు.

వైద్య హంతకులకు సన్మానం!

అమృతసర్, సెప్టెంబరు 20:

సిఖ్ఖు తీవ్రవాద సంస్థ అఖిల భారత సిఖ్ఖు విద్యార్థి సమాఖ్య (మండీబోర్డర్గం) సమావేశం జనరల్ వైద్య హంతకులను సత్కరించాలని నిర్ణయించింది. స్వర్ణదేవాలయంపై సైనిక చర్యకు దాడులలో జనరల్ వైద్య కూడా ఒకడని సమాఖ్య నాయకులు పేర్కొన్నారు.

సిఖ్ఖు విద్యార్థి సమాఖ్య ప్రతినిధుల సభలో అకాలీదళ్ తిరుగుబాటు వర్గాల ఆధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్‌సింగ్ బాదల్ కూడా ప్రసంగించాడు.

మంత్రివర్గ సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20:

రాష్ట్ర మంత్రివర్గ సమావేశం అక్టోబర్ 1వ తేదీ ఉదయం 10 గంటలకు సచివాలయంలో జరుగుతుంది.



ఉద్యమంలో చీలిక వచ్చింది!

ఒకే కాన్పులో ముగ్గురు జననం

హైదరాబాదు, సెప్టెంబర్ 20:

పాతబస్తీ రికాబ్‌గంజ్‌లోని కమలా నర్సింగ్‌హోంలో ముంతాజ్‌బేగం అనే 35 సంవత్సరాల మహిళ తన ఏడవ కాన్పులో ముగ్గురు మగపిల్లలను ప్రసవించింది. ఒక్కొక్క శిశువు బరువు రెండు కేజీలు ఉన్నది.

ముంతాజ్‌బేగం భర్త అజ్జుల్ నబీ వండ్ల వ్యాపారి. తల్లి, పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ కమల చెప్పారు.

బెంగాల్‌లో శాంతిభద్రతలు క్షీణించాయి

కలకత్తా, సెప్టెంబర్ 20.

పశ్చిమ బెంగాల్‌లో మూడు రోజుల పర్యటన ముగించుకుని ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ ప్రైవేటు విమానద్వారా ప్రత్యేక విమానంలో ఢిల్లీ తిరిగి వెళ్ళారు.

ప్రధాని ఈ పర్యటనలో రాష్ట్రంలోని కొన్ని లోతట్టు ప్రాంతాలు కూడా విస్తృతంగా తిరిగారు, అధికారంలో వున్న వామపక్ష ఫ్రంట్ రాష్ట్రం అభివృద్ధి పై కంటే రాజకీయ వివాదాలకు, ప్రధాన్యతకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని ప్రధాని వివిధ సభల్లో విమర్శించాడు.

"గూర్ఖాలాండ్ ఉద్యమాన్ని జాతి వ్యతిరేకమని ప్రధాని ఎందుకు ప్రకటించాడు" అంటూ సి.పి.ఎం. కార్యకర్తలు అక్కడక్కడా కట్టిన బ్యానర్లను చూసిన ప్రధాని, శాంతిభద్రతల పరిరక్షణ రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని, చేతగాకపోతే రాష్ట్రప్రభుత్వం ఈ విషయం ఒప్పుకోవాలని అన్నారు.

కాన్పులో ముగ్గురు పుట్టినప్పుడు ఆనందించి, ఒక్కొక్క శిశువు బరువు రెండు కేజీలు ఉన్నదని, తల్లి పిల్లలు ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ కమల చెప్పారు.

గూర్ఖాలాండ్ ఉద్యమం గురించి తాను చేసిన వ్యాఖ్యను ప్రధాని మళ్ళీమళ్ళీ సమర్థించుకున్నాడు, నేపాలీ పౌరులు భారత పౌరసత్వం కోరుతున్నారని అదే గూర్ఖాలాండ్ ఉద్యమం ప్రధాన డిమాండ్ అని ఆయన అన్నాడు.

హోర్లియో ప్రధాని బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రసంగించాడు తాను ఎన్నో రాష్ట్రాలు తిరిగి చూశానని పశ్చిమ బెంగాల్‌లో కన్పించినంత గందరగోళం మరెక్కడాలేదని ఆయన అన్నాడు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత ఏదో, కేంద్రం బాధ్యత ఏదో కూడా ఇక్కడ అధికారంలో వున్నవారికి తెలియదని ప్రధాని విమర్శించాడు. రాష్ట్రంలో ప్రత్యేకించి మిద్నాపూర్ జిల్లాలో శాంతి భద్రతల క్షీణత తనను దిగ్భ్రాంతి పరిచిందని, ఉత్తర్‌ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ వంటి అనేక రాష్ట్రాలు తాను చూశాను గాని ఇలాంటి స్థితి తన్నింపలేదని ప్రధాని అన్నాడు.

రాష్ట్రానికి మంజూరు చేస్తున్నదు. 684 కోట్ల వడ్డీలలో హోర్లియోలో రిఫయినరీ పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌కూడా వున్నాయని శ్రీ రాజీవ్‌గాంధీ చెప్పాడు.

గ్రామప్రాంతాల్లో సి.పి.ఎం. కార్యకర్తలు జాడం ఎక్కువగా వుందని, ప్రజలు తమ సమస్యలు చెప్పుకోవడానికి కూడా భయపడుతున్నారని ఆయన ఆరోపించాడు.

25న ఇండోర్‌కు గవర్నరు ప్రయాణం

హైదరాబాద్, సెప్టెంబరు 20.

రాష్ట్ర గవర్నరు శ్రీమతి కుముద్‌బెన్ జోషి 25వ తేదీన విమానంలో బొంబాయి వెళ్ళి అక్కడి నుండి ఇండోర్ వెళ్తారు.

అక్టోబర్ 14 నుంచి ఎస్.ఎస్.సి, 16 నుంచి ఇంటర్ పరీక్షలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 20:

ఇంటర్మీడియెట్ సప్లిమెంటరీ పరీక్షలు అక్టోబర్ 16 నుంచీ, పదవ తరగతి పరీక్షలు అక్టోబర్ 14 నుంచి మొదలవుతాయని రాష్ట్రవిద్యాశాఖమంత్రి శ్రీ గాలి ముద్దుకృష్ణమనాయుడు తెలిపాడు.

సచివాలయంలో శ్రీ కృష్ణమనాయుడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రభుత్వంతో నవసంఘర్షణ సమితి సమసంగ్రామ పరిషత్ కార్యకర్తలకు కుదిరిన అవగాహన వివరాలను తు.చ. తప్పకుండా అమలు జరుపటానికి ఈవిధ్యాన్ని తీసికోవటం జరిగిందని చెప్పాడు ముందు ప్రకటించిన విధంగానే అయితే ఈనెల 24 నుంచిఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రారంభమవాల్సిన్నుండగా, కేవలం విద్యాసంవత్సరం దెబ్బ తినకుండా వుండటానికి ఇంటర్ పరీక్షలను వచ్చేనెల 16 నుంచి జరుపదలిచామని మంత్రి వివరించాడు.

ఈ కారణంగా జూనియర్ కాలేజీలకు అక్టోబర్ 16నుంచి నవంబర్ 1 దాకా వస్ట్ వెర్క్ సెలవులను ప్రకటిస్తున్నామని శ్రీ నాయుడు చెప్పాడు. ఉదయం 8నుంచి 11 గంటలవరకు జరిగే ఇంటర్ పరీక్షలు ఇదివరకే ప్రకటించిన ప్రైమ్‌టైమ్ మేరకే నిర్వహించబడతాయని ఆయన అన్నాడు.

ఇదే విధంగా ఇంతకుముందు ప్రకటించినట్లుగానే అక్టోబర్ 14 నుంచి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు పాత ప్రైమ్‌టైమ్ ప్రకారమే ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగుతాయని ఆయన స్పష్టం చేశాడు.

ఆందోళనమాని విద్యార్థులంతా శ్రద్ధగా చదివి పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన కోరాడు.

విద్యార్థుల సంక్షేమ బీమాపథకం

దేశంలోనే మొట్టమొదటిసారిగా విద్యార్థుల సంక్షేమ బీమాపథకాన్ని నిన్న విజయవాడలో తాను ప్రారంభించినట్లు శ్రీ నాయుడు తెలిపాడు.

ప్రయోగాత్మక రీతిలో మొదటి పాలిగా ఈ బీమాపథకాన్ని కృష్ణాజిల్లాలోనిఉన్నత పాఠశాలల్లో ప్రారంభించటం జరిగిందనీ, ఈపథకం రెండేళ్ళలోగా విజయవంతమైతే రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరింపజేస్తామనీ, తర్వాత దీనిని కళాశాలల్లో కూడ విస్తరింపజేసేయోచన ప్రభుత్వానికున్నదని మంత్రి పేర్కొన్నాడు.

యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ సహకారంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం మేరకు విద్యార్థుల నుంచి ఆయా పాఠశాలల హెడ్మాస్టర్లు ప్రతిఏటా రు. 1.10 పైసలు వసూలు చేస్తారనీ, ప్రమాదవశాత్తు ఎవరైనా విద్యార్థి మరణిస్తేనా, పూర్తి వికలాంగుడైపోయినా రు. 10వేలు, పాక్షికంగా వికలాంగుడైతే రు. 5వేలు, గాయాలకు గురయితే రు. 5 వందలు చెల్లిస్తారని మంత్రి వివరించాడు.

మూడేళ్ళ విద్యార్థి నుంచి పదహారేళ్ళ విద్యార్థి ఈ పథకానికి అర్హులని ఆయన పేర్కొంటూ ఈ పథకాల మొత్తాన్ని రెట్టింపు చేయమని ఆ ఇన్సూరెన్స్ కంపెనీని కోరానని తెలిపాడు.

పైన మైట్ల వ్యాపార ముఠా అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20:

డైనమైట్‌తో పాటు ఇతర పేలుడు పదార్థాలను దొంగిలిచటంగా ఇంటనగరాలలో అమ్ముతున్న కొందరు వ్యక్తులను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు డి.సి.పి. శ్రీ సి.హెచ్. వెంకట్రామరెడ్డి నాయకత్వంలో అరెస్టుచేసి పెద్ద ఎత్తున డైనమైట్లను, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

అంబర్‌పేటలోని వెంకటేశ్వరనగర్‌లో సంతోష్‌నగర్ కాలనీలో నివసిస్తూ పంపు విక్రేతగా కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తుల్లో వీటిని దొంగదాటుగా అమ్ముతున్నారనీ, దీనిగూర్చి ఒకరహస్య సమాచారం తెలియటంతో ఈ దాడులు నిర్వహించామని శ్రీ వెంకటరామరెడ్డి తెలిపాడు.

అంబర్‌పేటకు చెందిన పరికుప్పల ఇద్దయ్య ఇంటిపై తాము మెరుపుదాడి జరిపినప్పుడు వందకుపైగా డైనమైట్లు, 50 గ్రెనెంటిన స్టిక్కులు మరికొన్ని పేలుడు పదార్థాలు తమకు దొరికాయని ఆయన చెప్పాడు. ఇదేవిధంగా సంతోష్ నగర్ కాలనీలో నివసిస్తున్న గండికోట శంకర్, పరికుప్పల మల్లయ్య, పర్వింహుల ఇళ్ళపై మెరుపుదాడులు నిర్వహించి పట్టుబడి అయిదు వందల డైనమైట్లు, వంద విద్యుత్ డైనమైట్లు, యాభయి కట్టల ఫ్యూజ్ వైర్లు, నాలుగు వందల గ్రెనెంటిన స్టిక్కులు లభ్యమైనాయని ఆయన తెలిపాడు.

వీటి తీవ్రవాద స్థావరాలకు కూడ చేరవేస్తారనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశాడు.

ఈ డైనమైట్లపై "ఐ. డి. ఎల్" (ఇండియన్ టెలనేటర్ లిమిటెడ్) అనే శిక్షణకు కూడా ఈ పేలుడు పదార్థాలను చెప్పారు.

ముద్రవున్నదనీ రక్షణ శాఖకు చెందిన ఈ డైనమైట్లు, వీరివద్ద కెలా వచ్చాయో తెలియడం లేదనీ, ఈ విషయమై దర్యాప్తు జరుపుతున్నామని ఆయన చెప్పాడు.

పెద్ద పెద్దవంతెనలనుకూడనాలను జిల్లాలో బ్లాస్టిస్తారావు. హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణ ఈ దాడులను సమర్థవంతంగా దొంగదాటుగా వీడు పంపు విద్రోహకర నిర్వహించిన వారిలో వున్నారని డి.సి.పి. అష్టాక్, కె.ఎ.దారి, మోహనరెడ్డి, ఎ.ఎస్. వెంగ్, ఎస్ ఇన్స్‌పెక్టర్లు మహ్మద్ రెడ్డి, పయ్యల్ అహ్మద్ ఖాన్, రంజిత్ సింగ్, ఎస్ ఇన్స్‌పెక్టర్లు మహ్మద్ అమ్మేవారని ఆయన చెప్పాడు.

పోలీస్ ఇన్స్‌పెక్టర్లు సర్వశ్రీ వెంకట రెడ్డి, పయ్యల్ అహ్మద్ ఖాన్, రంజిత్ సింగ్, ఎస్ ఇన్స్‌పెక్టర్లు మహ్మద్ అమ్మేవారని ఆయన చెప్పాడు.

బి.సి.లను చీల్చడమే ఎన్.టి.ఆర్. లక్ష్యం: అంజయ్య

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 20:

వెనుకబడిన తరగతులలో చీలిక తేవాలన్నదే ముఖ్యమంత్రి ముఖ్యోద్దేశమని, అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. అంజయ్య ఆరోపించాడు.

రిజర్వేషన్ల పెంపుదలకు అనుకూలంగా, ప్రతికూలంగా ఉద్యమాలు నిర్వహించిన విద్యా సంఘాలతోను, రాజకీయ పార్టీలు, మేధావులతో చర్చలు జరిపిన ముఖ్యమంత్రి రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంఘ నాయకులయిన సర్వ శ్రీ గొట్టిముక్కల, కొండా లక్ష్మణ్ బాపూజీ, బాలాగౌడ్ ప్రభృతులను చర్చలకు ఎందుకు ఆహ్వానించలేదని శ్రీ అంజయ్య ప్రశ్నించాడు.

వృద్ధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు అయిన శ్రీ లక్ష్మణ్‌తో సహా ఇతర వెనుకబడిన తరగతుల సంఘ నాయకులపై పోలీసులు లాఠీ ఛార్జీ జరిపడం న్యాయమేనా? ఇది కచ్చితంగా కాదా? అని శ్రీ అంజయ్య శనివారం పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రశ్నించాడు.

వెనుకబడిన తరగతులలో విభజన తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి ధ్యేయమని ఆయన అన్నాడు.

వెనుకబడిన తరగతులకు 44 శాతం రిజర్వేషన్లను పెంచడాన్ని కానన సభలో కాంగ్రెస్ సభ్యులు సమర్థించగా, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు అది ఆ సభ్యుల వ్యక్తిగత అభిప్రాయమని అన్నారదీ, రిజర్వేషన్లపై అసలు కాంగ్రెస్ అభిప్రాయం ఏమిటని ఒక విలేకరి ప్రశ్నించగా, అధికారంలో గల రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం ఏమిటని శ్రీ అంజయ్య ఎదురు ప్రశ్న వేశాడు.

అవెంటనే రిజర్వేషన్ల గూర్చి జాతీయ స్థాయిలో ఏకాభిప్రాయానికి రావాలని ప్రధానమంత్రి చెప్పాడు కదా అని ఆయన అన్నాడు.

రిజర్వేషన్ల గూర్చి ప్రభుత్వం కొత్త కమీషన్‌నునియమిస్తోందని ఒక విలేకరి అనగా. ఇది మూడవ కమీషన్ అని శ్రీ అంజయ్య వ్యాఖానించాడు. ముల్కి దరరావు కమీషన్ ఒకటికాగా, వెనుకబడిన తరగతుల ఆదాయపరిమితిని రు. 12 వేలు నిర్ణయిస్తూ 50 శాతాలను చేరుస్తూ శ్రీ రామారావు కమీషన్ నిపార్సు చేసిందనీ, ఇక మూడవ కమీషన్‌కు ఏమిపేరు పెడతారో అని శ్రీ అంజయ్య ముఖ్యమంత్రిని ఎత్తిపొడుస్తూ వ్యాఖ్యానించాడు.

సత్యాగ్రహం చేస్తున్న వెనుకబడిన తరగతులవారి వెనుక కాంగ్రెస్ వారి హస్తం ఉన్నదని న్యాయశాఖామంత్రి శ్రీ సర్వేగౌడ్ చేసిన ఆరోపణను శ్రీ అంజయ్యదృష్టికి తీసుకురాగా. "మాపార్టీ చిహ్నం హస్తం" అని నవ్వుతూ సమాధాన మిచ్చాడు. అతర్వాత "శ్రీ రామారావు అసలు ఆందోళనచేసే అవకాశం ఎందుకు ఇవ్వాలి? ఏ ముఖ్యమంత్రి అయినా సమస్య పరిష్కరించడానికి అందరినీ పిలిచి మాట్లాడటంలో తప్పులేదు. పైగా శ్రీ గొటలక్ష్మణ్, శ్రీ ఎన్. సత్యనారాయణ మాపార్టీవాడు ఎలా అవుతాడు? అని ఆయన ప్రశ్నించాడు.

బి.సి.కార్యకర్తల పైలాఠీఛార్జి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20:

రిజర్వేషన్‌ల ఉద్యమం రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టుకు అప్పీలు చేయాలని నినాదాలు చేస్తూ సచివాలయం ముందు ఊహించని రీతిలో ధర్నా జరిపిన బి.సి. పోరాట సమితి కార్యకర్తలపై పోలీసులు లాఠీ ఛార్జి జరిపారు.

సచివాలయం ఎదుట ధర్నా జరుపుతామని అటు నవ సంఘర్షణ సమితి కార్యకర్తలు ఇటు సమ సంగ్రామ పరిషత్ కార్యకర్తలు ప్రకటించడంతో పెద్ద ఎత్తున పోలీసు బలగాన్ని కాపలాపెట్టడంతో సంఘర్షణ సమితి కార్యకర్తలు రాలేకపోయారు. అయితే అకస్మాత్తుగా మింట్ కాంపౌండ్ వందలో సుమారు 80 మంది బి.సి. పోరాట సమితి కార్యకర్తలు శ్రీ రవీందర్ ముదిరాజ్ నాయకత్వంలో ముఖ్యమంత్రి వంపాడు.

వట్ల వ్యతిరేక నినాదాలిస్తూ దూసుకుంటూ సచివాలయం గేటుముందుకొచ్చేశారు. ఊహించని రీతిలో వాడు రావటంతో తెప్పరిల్లిన పోలీసులు లాఠీలు ఝుళిపిస్తూ వారిని చెదరగొట్టారు. ఒక సందర్భంలో వాడు ప్రదర్శకులపై లాఠీఛార్జి కూడ జరిపారు.

లాఠీఛార్జి జరుపుతున్నప్పుడు పోటోలు తీయబోయిన పత్రికల ఫోటో గ్రాఫర్లను, పోలీసులు అడ్డగిస్తూ కొట్టేందుకు లాఠీలను పైకెత్తారు. వెంటనే విలేఖరులు జోక్యం కల్పించుకోవటం వల్ల సైఫాబాద్ ఎ.సి.పి. శ్రీ రామిరెడ్డి వచ్చి క్షమాపణలు చెప్పుకున్నారు.

ఇది ఇలా వుండగా ప్రదర్శకులను పోలీసులు లాఠీలతో కొడుతూ అరెస్టు చేసి రెండు వ్యాన్‌లలో ఒకరిమీదొకరిని పడవేసి నాంపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

స్థానిక సంస్థలకు ఎన్నికలు

గ్రామపంచాయతీలు, పంచాయతీ సమితులు

(రేపటి సంచికలో చూడండి)

డైనమైట్ల వ్యాపార ముఠా అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 20:

డైనమైట్‌తో పాటు ఇతర పేలుడు పదార్థాలను దొంగిలిచటంగా ఇంటనగరాలలో అమ్ముతున్న కొందరు వ్యక్తులను నగర టాస్క్‌ఫోర్స్ పోలీసులు డి.సి.పి. శ్రీ సి.హెచ్. వెంకట్రామరెడ్డి నాయకత్వంలో అరెస్టుచేసి పెద్ద ఎత్తున డైనమైట్లను, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

అంబర్‌పేటలోని వెంకటేశ్వరనగర్‌లో సంతోష్‌నగర్ కాలనీలో నివసిస్తూ పంపు విక్రేతగా కార్యకలాపాలకు పాల్పడుతున్న వ్యక్తులే వీటిని దొంగదాటుగా అమ్ముతున్నారనీ, దీనిగూర్చి ఒకరహస్య సమాచారం తెలియటంతో ఈ దాడులు నిర్వహించామని శ్రీ వెంకటరామరెడ్డి తెలిపాడు.

అంబర్‌పేటకు చెందిన పరికుప్పల ఇద్దయ్య ఇంటిపై తాము మెరుపుదాడి జరిపినప్పుడు వందకుపైగా డైనమైట్లు, 50 గ్రెనెంటిన స్టిక్కులు మరికొన్ని పేలుడు పదార్థాలు తమకు దొరికాయని ఆయన చెప్పాడు. ఇదేవిధంగా సంతోష్ నగర్ కాలనీలో నివసిస్తున్న గండికోట శంకర్, పరికుప్పల మల్లయ్య, పర్వింహుల ఇళ్ళపై మెరుపుదాడులు నిర్వహించి పట్టుబడి అయిదు వందల డైనమైట్లు, వంద విద్యుత్ డైనమైట్లు, యాభయి కట్టల ఫ్యూజ్ వైర్లు, నాలుగు వందల గ్రెనెంటిన స్టిక్కులు లభ్యమైనాయని ఆయన తెలిపాడు.

వీటి తీవ్రవాద స్థావరాలకు కూడ చేరవేస్తారనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేశాడు.

ఈ డైనమైట్లపై "ఐ. డి. ఎల్" (ఇండియన్ టెలనేటర్ లిమిటెడ్) అనే శిక్షణకు కూడా ఈ పేలుడు పదార్థాలను చెప్పారు.

వైభవంగా ఆసియా క్రీడలు ప్రారంభం

సియోల్, సెప్టెంబర్ 20

దక్షిణ కొరియా అధ్యక్షుడు చున్ దుహాన్, 10వ ఆసియా క్రీడోత్సవాలను నేడు ప్రారంభించాడు. దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో నేటి నుంచి అక్టోబరు 5వ తేదీ వరకు జరిగే యీ క్రీడలో 27 దేశాల క్రీడాకారులు పాల్గొంటున్నారు. మైదానంలో 5 వేల మంది క్రీడాకార

శ్రీ కొండపల్లి తాతిరెడ్డి మహిళా కళాశాల
గుడివాడ

1986-87 విద్యాసంవత్సరములో బి. యస్. సి. కోర్సులో (కెమిస్ట్రీ మెయిన్. ఫిజిక్స్. మాథమెటిక్స్ అన్సిలరీ) ప్రవేశమునకు దరఖాస్తులను ఈ ప్రకటన వెలువడిన రెండు రోజుల లోపుగా, కాలేజి ఆఫీసులో నిశ్చయత చేసికొనవలసినదిగా కోరడమైనది. దరఖాస్తు ఫారములను మూడు రూపాయలు చెల్లించి కళాశాల ఆఫీసునుండి పొందవచ్చును.

[సం.] పద్మ యస్. కంఠమనేని,
ప్రిన్సిపాల్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్
ప్రభుత్వ డిస్టిల్లరీ, కామారెడ్డి వద్ద నున్న స్క్రాప్ మెటీరియల్ వేలం

నిజామాబాద్ జిల్లా, కామారెడ్డిలోని ప్రభుత్వ డిస్టిల్లరీ వద్దనున్న యీ క్రింది మెటీరియల్‌ను 15-10-1986 నాడు ఉ. 11గం.లకు నిజామాబాద్ జిల్లా కామారెడ్డి తాలూకా, కామారెడ్డిసందుగల ప్రభుత్వ డిస్టిల్లరీ వద్ద "ఉన్న చోటునే ఉన్న విధంగానే" అను పద్ధతి మీద వేలం వేయబడును.

1) కాపర్ 512 కేజీలు. 2) కాస్టు ఐరన్-1935 కేజీలు. 3) మైల్డ్ స్టీల్ (సిల్లర్ బ్యారెల్స్ కట్ పీసెలతో ఎయిర్ బ్లోయర్)- 12060 కేజీలు. 4) మైల్డ్‌స్టీల్ (పాత డిస్మెంటల్ యొక్క, అడుగు ప్లేటుల ముక్కలు -2995 కేజీలు. 5) 1/8 ఎం ఎస్ షీటు-6300 కేజీలు, గన్‌మెటల్-62 కేజీలు.

వరతులు మరియు నిబంధనలకు యీ క్రింది సంతకం దాడుని కార్యాలయమునుండి గాని లేదా డిప్యూటీ ఇనరల్ మానేజర్, గవర్నమెంటు డిస్టిల్లరీ-కామారెడ్డి వారి కార్యాలయమునుండి గాని రూ 20/- (యిరువది రూపాయలు మాత్రం) చెల్లించి (తిరిగి యివ్వబడదు.) పొంద వచ్చును. పిటిషన్లు పోస్టు ద్వారా పొందగోరే వారు ఇనరల్ మానేజర్, గవర్నమెంటు డిస్టిల్లరీస్, నారాయణగూడా, హైదరాబాద్ వారి పేర్న హైదరాబాద్ వద్ద చెల్లించ దగు డ్రాఫ్టు రూ 25/- (ఇరువది అయిదు రూపాయలు మాత్రం) లకు డిమాండు డ్రాఫ్టును పంపవలెను.

స్క్రాప్ సామగ్రిని గవర్నమెంటు డిస్టిల్లరీ, కామారెడ్డి, తాలూకా, నిజామాబాద్ జిల్లా వద్ద ఏ పని రోజునైనా, ఆఫీసు పనివేళలలో ఉ. 10-30 గం.నుండి సా. 5 గంటల మధ్య పొందవచ్చును.

(సం) యం. రంగాచారి
ఇనరల్ మానేజర్,
గవర్నమెంటు డిస్టిల్లరీస్,
నారాయణగూడా, హైదరాబాద్

తెలుగు సమాచారము RO No. 3017/Adl/C2/86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టర్ వారి కార్యాలయం, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్, పబ్లిక్ హెల్త్ లేబొరేటరీస్ అండ్ ఫుడ్ (హెల్త్) అథారిటీ, నారాయణగూడా, హైద్రాబాద్ 500029ఎ.పి

ఈ క్రింది అయిటములకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి

1) సాధారణతక్కగల క్రొత్త ఏంటీ కలరా వాక్సిన్ భవనంనకు ఆవరణంలోని ఒక్కొక్కగదిలోవున్న కనీసం 4 బర్నర్లకు పూర్తి పరిష్కారితో గ్యాసును సరఫరాచేయడానికి తగినట్లు సరిపడు సైజుగల గ్యాసు ప్లాంటును సరఫరాచేసి బిగించుట. గ్యాసు కనెక్షన్‌లు యివ్వవలసివున్న రూములు ప్లానులో ఎడుపుతో గుర్తింపబడినవి.

గ్యాసుప్లాంటు గదినుండి పనిచేయగదులన్నింటికి గ్యాసుపైపులును అన్ని బర్నర్‌లకు పూర్తిపరిష్కారితో గ్యాస్‌సరఫరా అగునట్లు రైసు చేయుటకు తగిన సైజుగల ఎం.ఎస్.పైపు, నిప్పెట్లు, వాన్-రిటర్న్ వాల్వులు, కంట్రోలు వాల్వులు, మరియు యితర అవసరమైన విటింగుసన్నీ ఎడుపునందు మార్కు చేయబడినవి.

గ్యాసు ప్లాంటు మరియు గాస్ పైపుకు ప్రమాదాన్ని నివారించుటకు తగిన కనిష్ట మరియు భద్రత పద్ధతులు ఏర్పాటు చేయవలెను.

టెండరును టర్న్‌కీ పద్ధతి మీద దాఖలు పర్చవలెను.

2) Errection of Incubator, Anti Cholera Vaccine Block at Nacharam.

a) Size of the incubator room-14'× 8'
b) Optimum temperature tobe maintained37.0°+0.5°
c) Material tobe stored medicine bottles.
d) All the walls and ceilling should be insulated in 2" thick glass wool and covered by alluminium sheet perfectly well. The floor may be insulated with P.V.C. Vinetyles.

3) Trolley:

a) Double wheeled tipping barrow, made of M. S. sheet of 18 guage on M.S. angle frame having fitted with 2 Nos. 12"X 2"X 1" solied rubber wheels with bush bearing fittings with front tappered capacity 6cft.
b) 4 wheeled turn style box trolley with 3 side drop down type on hinges and front fixed. complete with Swivelling turn table. Tubular draw Bar and "T" handle fitted with S R. Wheels with Ball bearing fittings. 1000Kgs. capacity-size 5' X 3' X 1'

టెండర్‌లను టర్న్‌కీ పద్ధతి మీద దాఖలు పర్చవలెను.

4) దరావత్తు సొమ్ము రూ. 2000 (రెండువేల రూపాయలు మాత్రం)

5) పనిపూర్తి చేయుటకు కాలం : కాంట్రాక్టు యిచ్చిన తేది నుండి (2) నెలలలోగా.

6) టెండరు ఫారం ఖరీదు రూ. 15-70 పై(అమ్మకంపన్నుతోసహా)

7) టెండర్ ఫారంనకు అభ్యర్థనలు అందుకొనే ఆఖరు తేదీ: 17 అక్టోబరు 1986

8) టెండరు ఫారముల తారీ : ఉ. 10-30 గం. నుండి సా. 5గం.

9) టెండర్లు అందుకొనే తేదీ: 31 అక్టోబర్ 1986 మరియు టెండర్లు పనంబర్ 3వ తేదీన మ. 2-30గం.లకు డైరెక్టరుగారి చాంబర్‌లో తెరువబడును

10) ఇతర వివరాలను యీ సంస్థకు చెందిన అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ నుండి పొందవచ్చును.

డైరెక్టర్

తెలుగుసమాచారం No. 3006/Advil/C2/86



అరబ్ దేశాలలో ఉద్యోగాలు

కువైట్, బహరన్, సౌదిఅరేబియా మరియు యు. ఏ. ఇ.లలో నేడుగా ఉద్యోగం పొందడానికి గైడెన్సు & ప్లేసుమెంటు.

Advertiser (J. 2)
Post Box No. 3564
NewDelhi-110024.

EDUCATIONAL

BAMS., MAMS. (రెగులరు యూనివర్సిటి డిగ్రీ కోర్సు)లో చేరండి. పార్మాసిస్ట్ BIMS, M.B.B.S.(A) మద్రాసు సెంట్రల్‌బ్యాంకివారిచే30 వేలు ఋణమందు, డ్రగ్ ఇన్‌స్పెక్టర్లచే ఇది 'GOLD RMP' అని పిలవబడుచున్న అల్లోపతి RMPని పొందండి. 4, దరఖాస్తులు ప్రాస్పెక్టస్‌కై రు. 10/- MO.

ప్రిన్సిపాల్, శ్రీ వెంకటేశ్వర మెడికల్ ఇనిస్టిట్యూట్, మద్రాసు-82.

ఆర్.సి.నెం. 324/86 ఇ2

పంచాయితి సమితి కార్యాలయం
బాపయ్యనగరు
వేటపాలెం

టెండరు నోటీసు

వేటపాలెం పంచాయితి అధ్వర్యములోని ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలలకు అవసరమైన స్టేషనరీ సుమారు రూ. 25.000/-లు విలువగల స్టేషనరీ సరఫరా చేయుటకు టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు వేయువారు టెండరు డిపాజిట్ క్రింద రు. 250/- సమితి సాధారణ నిధులకు చీరాల సబ్ ట్రెజరీలో చెల్లించవలయును. షెడ్యూలు ఖరీదు రు. 10/- సమితి సాధారణ నిధులకు జమచేసి చలాను జతపరచి టెండరు పారము ది. 23-9-86న సమితి కార్యాలయమునుండి సాయంత్రం గం: 3.00 లోపల పొంద వచ్చును. మిగతా వివరములు సమితి కార్యాలయము నుండి పొందవచ్చును.

సీల్డు టెండర్లు ది. 26-9-86 సాయంత్రం గం. 4-00 వరకు మండల వికాసాధికారి గారిచే గాని వారిచే అనుమతి పొందిన వారిచేగాని స్వీకరింపబడును. టెండర్లు ఆదేరోజు సాయంత్రం గం. 5-00 లకు టెండరు దార్ల సమక్షములో తెరవబడును. టెండర్లు ఆమోదించుటకు లేక తిరస్కరించుటకు మండల వికాసాధికారి గారికి అధికారము గలదు. టెండరుతోపాటు దరావత్తు సొమ్ము చెల్లించి చలానా జతపరచని యెడల టెండరు విరాకరింపబడును.

(వి. సుబ్బరామయ్య)
(మండలాభ్యుదయాధికారి)
పంచాయితీ సమితి
వేటపాలెము

పన్నెండున్నర ఏళ్ళుగా కోమాలో వున్న భర్త

అహ్మదాబాద్, సెప్టెంబర్ 20: పరమే ప్రత్యక్ష దైవమని అక్షరాలా నమ్మిన ఓబల్లాలా "ఉండిలేని బాధ" గా భావించవచ్చుతున్న భర్తనుగత పన్నెండున్నర సంవత్సరాలుగా పరిస్తున్నది.

అహ్మద్‌బాద్ పురపాలక సంఘంలోని అగ్నిమాపకదళంలో 'ఫైర్‌మన్' గా పనిచేసిన కనమ్, అనే ఒకవ్యక్తి అగ్నిప్రమాదానికి గురయి, శత్రుచికిత్స సమయంలో అపస్మారక దశలోకి వెళ్ళాడు.

గత పన్నెండున్నర సంవత్సరాలుగా కనమ్ అపస్మారకంలోనే ఉన్నాడు స్పృహలో అంటు లేదనే భావంతప్ప సంపూర్ణ ఆరోగ్యవంతుడిలానే బతుకుతున్నాడు. కాళ్ళుచేతులూ కదుల్తాయి మధ్యమధ్యలో ఏదో మాట్లాడుతుంటాడు. కళ్ళుకూడా కదుల్తున్నాయి.

అతనికి పాలూ, కొబ్బరినీళ్ళు, పళ్ళరసాలను ఒకట్యూబు ద్వారా ఎక్కిస్తున్నారు.

నాతలరాత బాగోలేదు

"మాకీపరిస్థితి రావడానికి ఎవడు కారణం? నాతలరాత! అంతే!!." అంటూ చెమ్మగిల్లిన కళ్ళతో కనమ్ శరీరాన్ని మృదువుగా నిమిరింది అతని భార్య కుర్రాబీబీ.

ఏతికి బట్టకట్టలేదనుకున్న పందార్లలో చిట్టం అనుమతి తీసుకొనివారిని చంపడం (మెర్సీకిల్లింగ్) కొన్ని పరదేశాలలో అమల్లో ఉన్నది. ఇటీవల అమెరికాలో, బ్రాడీ అన్ ఫైర్‌మెన్ మూడున్నర నిళ్లు అపస్మారక దశలో ఉండగా బ్రాడికి కృత్రిమ ఆహార సరఫరాను నిలిపివేయడంద్వారా అతనికి మరణాన్ని ప్రసాదించవలసిందిగా అతని భార్య కోర్టును వేడుకొన్నది. కోర్టుఅందుకు సమ్మతించింది

ఈ విషయాన్ని కుర్రాబీబీకి తెలపగా-"అమ్మమ్మో, అవని నావల్లకాదు అంటూ "వద్దయే పరమేశ్వరుడు" అన్న హిందూ పామెరను ఉటంకించింది ఆ ముస్లిం మహిళ.

ఆమెకు ఐదుగురు పిల్లలు. మొదటి ముగ్గురు ఆడ పిల్లలలో ఇద్దరికి పెళ్ళిళ్ళయి పోయినా ఆయన ఆశీర్వాదాలు మాత్రం ఇంకా ప్రత్యక్షంగా లభ్యం కాలేదు. అతని ఇద్దరు మగపిల్లలు.

కనమ్ అస్పత్రిలో చేరిన నాటి నుండి అతనిని తమ ఉద్యోగులలో ఒకడిగానే భావించిన పురపాలక సంఘం నెలనెలా అతని జీతాన్ని ఎప్పటికప్పుడు ఇంక్రిమెంట్లతో కలిపి కుర్రాబీబీకి అందజేస్తున్నాడు.

అస్పత్రిలో చేరినప్పుడు కనమ్ జీతం రు. 600లు. ఇప్పుడు రెండింతలకు పైగా పెరిగినట్లు ఆ మాయక ప్రాణికి ఇంకా తెలియదు. పెద్ద కొడుకుకు మైనారిటీతీరంగానే తండ్రి స్థానంలో ఉద్యోగమివ్వడానికి కూడా పురపాలక సంఘం అంగీకారం తెలిపింది.

కుర్రాబీబీ అస్పత్రిలో తన భర్తను కంటికిరెప్పలాచూచుకొంటున్నది.ఆమె శ్రద్ధ ఎంత గొప్పదంటే.. సాధారణంగా రోజుల తరబడి లేదా నెలల తరబడి మంచమెక్కిన వారికి చర్మం మీద "బెడ్‌సోర్స్" అని పిల్చు చిన్న పుడుపుల్లగా వచ్చిరోగి పాలిటప్రాణం తకంగా తయారవుతాయి. అయితే 12 సంవత్సరాలుపైగా పడకేసిన కనమ్ చర్మం ఇప్పటికీ మన చర్మం లాగా ఆరోగ్యవంతంగా ఉన్నది.

విద్యార్థుల్లో చీలికకు ప్రభుత్వమే కారణం

హైదరాబాద్, సెప్టెంబర్ 20 : విద్యార్థి వర్గంలో చీలికలకు ప్రభుత్వమే కారణమనిపిస్తున్నదని ఆంధ్ర ప్రదేశ్ నవసంఘర్షణ సమితికి అనుబంధ సంస్థ అయిన శ్రీ రామకృష్ణాపురం, నాగార్జులలోని ప్రభుత్వం నిజాదాస్పదమైన జి. ఓను తక్షణం ఉపసంహరించాలని శ్రీ రావు కోరాడు.

రిజర్వేషన్ పెంపుదలవల్ల తలెత్తిన పరిస్థితులను, రిజర్వేషన్ వ్యతిరేక ఉద్యమం ఇప్పుడు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించిన పిదప ఈ అభిప్రాయం ఏర్పడినట్లు పోరమ్ కన్వీనర్ శ్రీ ఎం. పూర్ణచందర్‌రావు నేడొక పత్రికా ప్రకటనలో తెలియజేశాడు.

విద్యార్థిలోకంలో సామరస్య పూర్వక మైన వాతావరణం తిరిగి నెలకొల్పడానికి హైకోర్టు తీర్పును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిజాదాస్పదమైన జి. ఓను తక్షణం రద్దు చేయాలని శ్రీ రావు కోరాడు.

సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారి శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డిని పస్పెండ్ చేయడం తొందరపాటు చర్య అని శ్రీ రావు అభివర్ణించాడు.

EDUCATIONAL

Do. RMP/Pharmacist/Dentist other courses. Send Envelope CAREER ASSOCIATES, F-184, Lado Sarai, New Delhi-110030

సలంద్ర మృతి : మేయర్ సంతాపం

హైదరాబాద్, సెప్టెంబర్ 20 : యువకర్నలిస్టు శ్రీ సలంద్ర లక్ష్మీనారాయణ మృతిపట్ల హైదరాబాద్ మేయర్ శ్రీ కె. ప్రకాశరావు ప్రగాఢ సంతాపం వ్యక్తపరిచారు.

ఆయన మృతితో పత్రికారంగం ఒక దక్షుడైన కర్నలిస్టును కోల్పోయిందని విచారం వెలిబుచ్చుతూ, వర్గీయ సలంద్ర కుటుంబ సభ్యులకు మేయర్ సానుభూతి తెలియ జేశారు.

శ్రీ సలంద్ర లక్ష్మీనారాయణ ఉత్తమ కర్నలిస్టేకాక మంచి స్నేహశీలికూడా అని రాష్ట్ర వికలాంగుల ఆర్థికసంస్థ అధ్యక్షులు శ్రీ ఏ. సాయిబాబా ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తపరిచారు

సలంద్ర కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. (కం)

వివాహం

వధూవరుల వివరములకు సంప్రదించండి
అరుణోదయ ఇన్‌ఫర్మేషన్.
శివాజీపాలెం, రోడు నెం. 9-6-72
పెద్దబాల్రేడు పోస్టు, విశాఖపట్నం

EDUCATIONAL

ఆర్ఎంపిడాక్టరు/ఫార్మాసిస్టు/డెంటిస్ట్‌కండి గైడెన్స్ BAMS- BJAM-DHMS- రిజిస్ట్రేషను(కవదువండి) Cosmo Rama Mkt, NewDelhi-110067

ఇందిరా విధేయుల ఆరోపణ ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : కాంగ్రెస్ (ఐ) తాను ఆమోదించిన విధానాలనుండి దారి తప్పిందంటూ 'ఇందిరా విధేయులు' చేసిన ఆరోపణను ఇద్దరు ఎఐసిసి(ఐ) ప్రధాన కార్యదర్శులు శ్రీ ఆర్.ఎల్. భాటియా, శ్రీ నవల్‌కిశోర్ శర్మ ఖండించారు.

అసంతృప్తికిలోనైన కొందరు పన్నెండుమంత్రులను దేశద్రోహులన్నారు ఆమోదించరని వారు విలేఖరులతోమాట్లాడుతూ చెప్పారు.

ఇందిరా విధేయుల' ఆరోపణలలో అసాధారణమైనదేదీలేదని. గతంలోపార్టీని వదిలిపెట్టి వెళ్ళినవారు పార్టీకి వ్యతిరేకంగా ఇదే విధమైన ఆరోపణ చేశారని వారు తెల్పారు.

శ్రీ భాటియా ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కొద్దిమందిని బహిష్కరించడంవల్ల పశ్చిమ బెంగాల్‌లో కాని, దేశంలో మరే ప్రాంతంలో కాని ఎన్నికలకు సంసిద్ధం చేసి పార్టీ విజయావకాశాలు దెబ్బతినవని చెప్పారు.

వారు (ఇందిరా విధేయులు) కాగితం పులులని, వారికి ప్రజల ఆదరణలేనే లేదని ఆయన అన్నారు. గతంలో వారి కున్న స్థానం కాంగ్రెస్ (ఐ) పార్టీవల్ల కలిగినదేనని. కాంగ్రెస్ (ఐ) నాయకత్వాన్ని విమర్శించేవారు తమ ఉద్దేశాలు లేక సిద్ధాంతాల గురించి ప్రజల తీర్పు ఏమిటో తెలుసుకోవడానికి ప్రజల వద్దకు వెళ్ళాలని ఆయన సూచించాడు.

ప్రభుత్వం హామీగా ఒప్పందాలపై సంతకాలు పెడుతున్నట్లు ఇందిరావిధేయులుచేసిన విమర్శను ప్రస్తావించి పంజాబ్ ఒప్పందం రాష్ట్రాన్ని క్లిష్టపరిస్థితినుండి బైటికి లాగడానికి ఉత్తమ పరిష్కార మార్గం అని శ్రీ భాటియా అన్నారు.

70 మంది పార్లమెంటు సభ్యులు తమ పక్షాన ఉన్నట్లు ఇందిరా విధేయులు చెబుతున్నమాటలను ఆయన ఖండించాడు. వారి ఆరోపణలు నిరాధారమనీ, దురుద్దేశంతో కూడుకున్నవని శ్రీ సాయికిశోర్ శర్మ అన్నాడు.

బల్బీర్‌సింగే ఇందిర హంతకుడు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : స్వర్ణాలయంపై దాడి నాటి నుండి శ్రీమతి ఇందిర హత్య వరకూ జరిగిన సంఘటనలను పొందుపరచిన పత్రం నిందితుడు బల్బీర్‌సింగ్ వద్ద లభించడంతో అతడి నేరం ఋజువవుతోందని శ్రీమతి ఇందిర హత్య కేసులో ఢిల్లీ హైకోర్టు ఫుల్‌బెంచ్ ఎదుట ప్రధాన ప్రత్యేక ప్రాసిక్యూటర్ శ్రీ అరోరా వాదించాడు.

హత్య జరిగిన 84 రోజుల తరువాత ఇంగ్లీషులో వున్న యీ పత్రాన్ని స్వాధీనం చేసుకున్నారు.

స్వర్ణాలయంపై దాడి తరువాత తన భావాలతో ఏకీభవించే వారికోసం బల్బీర్‌సింగ్ అన్వేషించినట్లు యీపత్రం వల్ల స్పష్టమవుతోందని శ్రీ అరోరా అన్నాడు.

ఈ పత్రాన్ని పోలీసు కస్టడిలో వుండగా బల్బీర్‌సింగ్ వ్రాశాడనే సూచన అయన తిరస్కరించాడు. బల్బీర్‌సింగ్ నేరాన్ని అంగీకరించడానికి దరఖాస్తు చేసిన తరువాత సంఘటనలను నెమరు వేసుకోవటానికి యీ పత్రాన్ని వ్రాసి ఉంటాడని వ్యాఖ్యానం చేసిన నూతనసమర్థకుడాఆయన అంగీకరించలేదు.

హత్య జరిగిన మరునాడు బల్బీర్‌సింగ్ యింటిపై జరిగిన దాడిలో ఆ పత్రం లభించక పోవటం, అతడిని అరెస్టు చేసినప్పుడు లభించటం ఆశ్చర్యంగా వుందని జస్టిస్ కృపాల్ వ్యాఖ్యా నించాడు. అందువల్ల హత్యా సమయంలో యీ పత్రం లేదని భావించటం తప్పదని శ్రీ అరోరా అన్నాడు.

పశ్చిమ త్రిపురలో ఉద్రిక్తత

అగర్తాలా, సెప్టెంబర్ 20 : తమకు సహజ వాయువుల సంస్థ (ఒ.ఎన్.జి.సి.) అవరణలో టి.ఎస్.ఆర్. తీవ్రవాదులు ఐదుగురు ఒక సెక్యూరిటీ గార్డును కొట్టిన తర్వాత పశ్చిమ త్రిపురలో పోలీస్ స్టేషన్లనుంచినీ ఆయుధాలు మత్తం చేశారు.

అదనపు భద్రతా దళాలను వెంటనే ఆ ప్రాంతానికి తరలించారు. అయితే అప్పటికే తీవ్రవాదులు పక్కనే ఉన్న కీకారణ్యంలోకి తప్పించుకుపోయారు

గత 15 రోజులుగా ఇక్కడ తీవ్రవాద కార్యకలాపాలు విజృంభించడం వల్ల నాలుగు అదనపు పోరామిలిటరీ దళాలను పంపవలసిందిగా త్రిపుర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది.

దేవాలయాలు ఆపండి : సుబ్బారెడ్డి విజ్ఞప్తి

నందికొట్కూరు, సెప్టెంబర్ 20 :

రిజర్వేషన్లను పెంచుతూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను హైకోర్టు రద్దు చేసిన తరువాత, ప్రభుత్వం సుప్రీం కోర్టుకు అప్పీలు చేయకుండా, మున్యా మంత్రి శ్రీ రాజారావు విద్యార్థి వాయి నంలో వర్షించి అవగాహన కుదుర్చు కొన్న దృష్ట్యా విద్యార్థులు ఆందోళన విరమించాలని పార్లమెంటు సభ్యుడు శ్రీ సుబ్బారెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రశాంత వాతావరణం నెలకొనేందుకు విద్యార్థులు, ప్రజలు సహకరించాలని ఆయన అన్నారు.

దేవాలయోద్యోగులు ముఖ్యమంత్రి వైఖరి, పత్రికా ఫోటోగ్రాఫర్లపైన జరిపిన దాడులను శ్రీ సుబ్బారెడ్డి ఖండించారు. ప్రజాస్వామ్యం వైనమ్మకమున్న ప్రతి వక్తీ ఈ దాడులను ఖండించాలని కోరారు. ఈ సంఘటనకు బాధ్యులైన ఉద్యోగులను శిక్షించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సంగమేశ్వర స్వామికి పూర్వ వైభవం కల్పించండి

శ్రీశైలం ప్రాజెక్టులో మునిగిపోనున్న సంగమేశ్వరస్వామి దేవాలయాన్ని నిర్మాణ సువ్యవస్థిత ప్రాంతానికి తరలిస్తున్నందుకు పండిత తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ వి. నారాయణ విధానం వ్యక్తం చేశారు. చారిత్రాత్మకమైన ఈ దేవాలయాన్ని నందికొట్కూరు తాలూకాలో పునర్నిర్మించకుండా పురావస్తుశాఖ అధికారులు దీనిని కర్నూలు సీమంలోని జగన్నాథగట్టుకు తరలించడం అన్యాయమని అన్నారు.

వీధి దీపాల ఏర్పాటు

నందికొట్కూరు పట్టణంలో రు. 62 వేల ఖర్చుతో 40 వీధిదీపాలను ఈ నెలాఖరులు ఏర్పాటు చేస్తామని విద్యుదధికారులు అసిస్టెంటు ఇంజనీరు శ్రీ రామిరెడ్డి తెలిపారు. ఇంటింటా దీపం పథకం క్రింద కొడుమూరులో రు. 40 వేలు, నాగహుళిలో రు. 46 వేలు, చెరుకుచెర్లలో రు. 62 వేలు వ్యయంతో విద్యుత్ సరఫరా చేస్తామని తెలిపారు. పాత బస్టాండులో 100 కె. వి. సామర్థ్యం గల ట్రాన్స్ ఫార్మర్ దిగిందామని తెలిపారు.

ఎత్తిపోతల పథకం

కర్నూలు జిల్లా మిర్దూడు మండలం అనాదిగా వెలుకవడి వుంది. ఈ ప్రాంతానికి కె. సి. కెనాల్ నీరు రాదు. చెప్పుకోదగ్గ చెరువులు లేవు. ఈ ప్రాంతానికి ఎత్తిపోతల పథకం వర్తింపచేయాలని యీ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు.

రక్షిత మంచినీటి పథకం

పగిడాల మండలంలోని పడమర, తూర్పు ప్రాంత కోటలో శ్రీశైలం ప్రాజెక్టు పునరావాసం క్రింద రు. 3 లక్షల 50 వేల వ్యయంతో రక్షిత మంచినీటిసరఫరా పథకం మంజూరయ్యిందని నంది కొట్కూరు పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎం. శివశంకరరెడ్డి తెలిపారు.

నెహ్రూనగర్‌లో రు. మూడు లక్షలు, నందికొట్కూరు మండలం పాతనకోట గ్రామంలో రు. 2 లక్షల 50 వేల వ్యయంతో రక్షిత మంచినీటి సరఫరా పథకాలు మంజూరయ్యాయని, వీటి నిర్మాణం త్వరలో చేపడతామని తెలిపారు.

పగిడాల గిడ్డంగికి శంఖుస్థాపన

నందికొట్కూరు, సెప్టెంబరు 20 :

లక్ష 20వేల వ్యయంతో నిర్మించ తల పెట్టిన పగిడాల సహకారపరపతి సంఘం గిడ్డంగికి నంద్యాల ఎం.పి. వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టరు (రి) మద్దుకు సుబ్బారెడ్డి శంఖుస్థాపనచేశారు. సంఘం శ్రీ రాయపోలు గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రభుత్వంఎన్నివంచి పనులు చేపట్టిన ప్రజలసహకారంఅందడంలేదనిఎమ్మెల్యే శ్రీతిమ్మారెడ్డి అన్నారు. అవినీతి పెరిగి పోయిందని, ప్రభుత్వం చేపట్టే పనులకు కార్యక్రమాలపరిశీలనకు పేదప్రజలకు చేర కుండా దళారీలు అడ్డురగులుతున్నారని అన్నారు. యువకులు సందేశకార్యక్రమాలలో చురుకుగా పాల్గొని అవినీతిని అరికట్టాలని కోరారు.

బలహీనవర్గాలకు చెందిన 284 మందికి ఇందిరమ్మ ఆదికారి శ్రీ తిమ్మయ్య పట్టాలుపంచారు.

నల్లగొండ సంఘటనలపై న్యాయ విచారణకు వినతి

నల్లగొండ, సెప్టెంబర్ 20 :

నల్లగొండ పట్టణంలో 16వ తేదీనుండి జరిగిన సంఘటనలపై న్యాయవిచారణ జరిపించాలని మజ్లిస్ పార్టీ, భా. జ. పా. నాయకులు వేరువేరు పత్రికాగోష్ఠులలో కోరారు.

16వ తేదీన గణేశ్ నిమజ్జనం ఊరేగింపుపై రాళ్ళు వేసినవారిని అరెస్టుచేసి కట్టడిచేస్తే ఈ సంఘటనలు జరిగి ఉండేవికావని బి. జె. పి. ఎం.ఎల్.ఏ శ్రీ బద్దం బాల్‌రెడ్డి అన్నారు. ఒక వర్గంపై దాడులు జరిగినప్పటికి పోలీసులు బాటీ చేసినప్పటికీ, పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని శాంతి భద్రతలు పై నమ్మకం చెందాయని శ్రీ బాల్‌రెడ్డి ఆరోపించారు. ఒక వర్గానికిచెందిన నాయకులను మాత్రమే అరెస్టు చేశారని, మజ్లిస్ నాయకులను అరెస్ట్ చేయలేదని ఆరోపించారు. టి. డి. పి. ఆరోపించారు.

కాంగ్రెస్ (ఐ). మజ్లిస్ కమ్యూనిస్టులపన్ని బి.జె.పి.ని మతతత్వ పార్టీగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. గణేశ్ ఉత్సవాలు జరుగుతుండగా మధ్యలో జిల్లా పోలీస్ సూపరింటెండెంట్‌ను బదిలీ చేయడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. ఈ సంఘటన వల్ల నష్టపోయిన వారికి నష్ట పరిహారం చెల్లించాలని ఆయన కోరారు. పోలీస్ సూపరింటెండెంట్ అసమర్థత వల్ల పట్టణంలో శాంతి భద్రతలు లోపించాయని జిల్లాబి.జె.పి నాయకులు ఓడుగంటిరాములు. చింతా సాంబమూర్తి ఆరోపించారు. మేముకూడా శాంతి భద్రతలు కాపాడితే మాపైనే క్రిమినల్ కేసులుపెట్టించారనిఆరోపించారు.

కాంగ్రెస్ (ఐ) నాయకులు కకిలం శ్రీనివాసరావు ఒక వర్గాన్ని తుకాన వేసుకొన్నారని శ్రీ బద్దం బాల్‌రెడ్డి ఆరోపించారు.

కానసవళలో మజ్లిస్ పార్టీ నాయకుడు ముక్తార్ముద్దీన్ ఖాదర్‌పురా ఎం.ఎల్.ఏ ఇబ్రహీం ఉస్మాన్, హైదరాబాద్ డిప్యూటీ మేయర్ శ్రీ యం. కె. మోదిన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నల్లగొండ సంఘటనలపై మరియు హత్యపై జ్యుడిషియల్ యింక్వయిరీ జరిపించాలని డిమాండ్ చేశారు. విన్న జరిగిన హత్య మతోన్మాదం దన్య అని ఆయన ఆరోపించారు. ఈ సంఘటనలకు కారకులైన అడిషనల్ కలెక్టర్, పి.పి. సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒక ప్రార్థనా మందిరంలోకి పోలీసులు బూట్లకాళ్ళతో వెళ్ళారని వారిపై చర్య తీసుకోవాలని కోరారు.

జిల్లా తెలుగుదేశం పార్టీ జాయింటు సెక్రటరీ మహమ్మద్ ఖాసిమ్ విన్న నల్లగొండలో జరిగిన హత్య మతోన్మాదుల చర్య అన్నారు. (వి)

ఆరోగ్య కార్యకర్తల పునర్నియామకం

ఆలూరు, సెప్టెంబరు 20 :

ఇటీవలతొలగించిన గ్రామీణ ఆరోగ్య కార్యకర్తలను తిరిగినియమించి, నెలకు రు. 250 చొప్పున వేతనం చెల్లించాలని కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టరు, రాష్ట్రవైద్యఆరోగ్యశాఖ డైరెక్టరు ఆదేశాలు జారీచేశారు. ఈఆదేశాలనువెంటనే అమలుచేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు తగినకారణాలు లేకుండానే, గత జూలైలో ఆరోగ్యకార్యకర్తలను ప్రభుత్వం తొలగించింది. మరువుడుకార్యకర్తలుకోర్టుకు వెళ్ళి తొలగింపు ఉత్తర్వులపై స్టేఆర్డరు తెచ్చుకొన్నారు.

తిరిగి తమ ఉద్యోగధర్మాలను నిర్వహిస్తున్నారు, అయితే యీనెల 1 నుంచి కార్యకర్తలను నియమించి, రు. 250లు జీతం చెల్లించాలని కేంద్ర ఆదేశాలు జారీ చేసినట్లు అధికార వర్గాల ద్వారా తమకు తెలిసిందని, కేంద్రం ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కార్యకర్తలు డిమాండ్ చేశారు. (కం)

కులం ప్రాతిపదికపై రిజర్వేషన్లు కూడదు : నంద్యాల ఎంపి సూచన

నందికొట్కూరు, సెప్టెంబర్ 20:

రిజర్వేషన్లను కులం ప్రాతిపదికగాకాక ఆర్థిక ప్రాతిపదిక మీద అమలు చేయాలని నంద్యాల పార్లమెంటు సభ్యుడు శ్రీమద్దుకు సుబ్బారెడ్డి యిక్కడ జరిగిన బహిరంగ సభలో అభిప్రాయపడ్డారు. మానవసమాజంలో ధనికులు, పేదలు అనే రెండే రెండు వర్గాలున్నాయని, పేదలకు స్కాలరషిప్పులే కాక, ఆర్థిక సహాయం కూడా చేయాలని ఆయన సూచించారు. విదేశపర్యటన నుంచి తిరిగి వచ్చిన శ్రీసుబ్బారెడ్డిని సన్మానించాక ఏర్పాటయిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు, కడపుతో అల్లాడిపోతున్న రాయలసీమకు ప్రభుత్వ సహాయం అందేలా కృషిచేయగలమన్నారు.

శ్రీసుబ్బారెడ్డితో పాటు ఎమ్మెల్యే శ్రీ తిమ్మారెడ్డి మాజీ సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటరామారెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయుడు శ్రీ ఎం.ఆర్.గోవిందరెడ్డిని కూడా సన్మానించారు. పాతకోట పాతకాల కవనంలో రు. 30 వేలరూపాయల ఖర్చుతో నిర్మించిన నాలుగు అదనపు గదులను శ్రీసుబ్బారెడ్డి ఈ సందర్భంగా ప్రారంభించారు.

బోదన్ ప్రభుత్వ ఆస్పత్రిలో లయన్స్ క్లబ్ చెట్ల పెంపకం

బోధన్, సెప్టెంబరు 20 :

బోధన్ ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో స్థానిక లయన్స్‌క్లబ్, పెద్దయెత్తున చెట్ల పెంపకం కార్యక్రమంచేపట్టింది. కార్యక్రమంలో మొదటి భాగంగా 500లు మునగాకు, యూకలిప్టస్, కానుగ మొక్కలను ఆస్పత్రిఆవరణలో నాటారు. పరిసరాల మొక్కలనుతొలగించారు. కార్యక్రమాన్ని జిల్లాకలెక్టరు శ్రీమతి ఆకూర్తి ప్రారంభించారు. సబ్ కలెక్టరు మండలరెవెన్యూ అధికారి, ఆస్పత్రిప్రధాన వైద్యాధికారి, మధుమాలంద డిగ్రీకళాశాలకు చెందిన జాతీయసేవాదళం అధికారులు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. అశోక్, కార్యదర్శి శ్రీ ఎం. నాగరాజు తదితరులు మొక్కలు నాటారు.

ఈ మొక్కల పెంపకం కార్యక్రమాన్ని లయన్స్‌క్లబ్, జాతీయ సేవాదళం కార్యకర్తలు సంయుక్తంగా నిర్వహిస్తారు. కార్యకర్తలు ఈ కార్యక్రమంలో చురుకుగాపాల్గొని, మొక్కలు నాటడానికి గోతులు త్రవ్వడంలోను, నీళ్ళు చల్లడంలోను ఉత్సాహంగా పని చేశారు.

మధుమాలంద డిగ్రీకళాశాల, జేలార్‌లో లయన్స్ క్లబ్ విద్యార్థులలో జాతీయ సమైక్యత భావం పెంపొందించడానికి ఒక సెమినార్ నిర్వహించింది. యూత్ ఎక్స్ ఛేంజ్ జిల్లా కాబినెట్ చైర్మన్ శ్రీ కె. అంజయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి.ఎస్. సత్యనారాయణమూర్తి, మధుమాలంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకె. సుదర్శనరెడ్డి తదితరులు ప్రసంగించారు. సమాజంలో సాంఘిక దాస్యతలు పెంపొందించడానికి లయన్స్‌క్లబ్ చేస్తున్న కృషిని వివరించి, లయన్ శ్రీఎమ్. నాగరాజు సభికులకు ధన్యవాదాలు తెలిపారు. (కం)

ఆదోని డివిజన్‌లో తీవ్ర దుర్భిక్షం

ఆదోని, సెప్టెంబరు 20 :

ఆదోని రెవెన్యూ డివిజనులో వర్షాభావం వలన మెట్ట పొలాలు, ఎర్రమట్టి పూర్తిగా ఎండిపోయాయి. పశువులకు మేత లేక నరకం గానున్నవి. పశువులకు మేతకు అవకాశం లేదు, రైతులు తమ అప్పులు తిరిగి చెల్లించే పరిస్థితి లేదు. వ్యవసాయ కూలీలకు పనులు లేకపోవడంతో ఆర్థికపరమైన సమస్యలు తీవ్రరూపం దాల్చాయి. వీటి నివారణ పనులు చేపట్టకపోతే పరిస్థితి ఎర్రదే ప్రమాదం ఉందని వారు ఆదోని ఆర్డీఓకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆదోని డిమాండ్లు ఇవి :

పశువులకు బీమా చేయించాలి. అన్ని రకాల పంటలకు కొత్త రుణాలు ఇవ్వాలి. రుణాలు తప్పుకోవడానికి, పంటలు చేయించుకోవడానికి రుణాలు ఇవ్వాలి. రుణాలు ఇవ్వాలి. రూ. 2 కి కిలో బియ్యం ఇవ్వాలి. యథాప్రకారం విద్యుత్ బిల్లులు రద్దు చేయాలి. ఉచితంగా పశువులకు పరిషత్ మాజీ చైర్మన్ శ్రీటి.జి.వసంత మేత సరఫరా చేయాలి, వృద్ధులకు రు. 50 పెన్షను లేదా రెండు పూటలా భోజన వసతి కల్పించాలి. పిల్లలకు పాల సరఫరా, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలి, లేదా ఉచితంగా కేజి. బియ్యం, రు. 2 నగదు ఇవ్వాలని న్యూలు పీజులు రద్దు చేయాలని ఆదనంగా బావులు వేయాలి, డివిజనులోని మెట్ట ప్రాంతాన్ని కడపు ప్రాంతంగా ప్రకటించాలి, యుద్ధ ప్రాతిపదికపై శాశ్వతమైన కడపు నివారణ పనులు చేపట్టాలి. (కర్నూలు జిల్లా సి.పి.ఐ. కార్యదర్శి శ్రీ చదువుల రామయ్య, ఆదోని మండలం సి.పి.ఐ. కార్యదర్శి శ్రీ ఓ. బాలనాగన్న, ఆస్పరి మండలం కార్యదర్శి శ్రీ లక్ష్మి రెడ్డి ఆదోని ఆర్డీఓకు ఈ డిమాండ్లున్న వినతి పత్రాన్ని అందజేశారు.

వసంత గుప్త సూచన

కర్నూలుజిల్లా కడపు నివారణకు శాశ్వత పథకాలు రూపొందించాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీటి.జి.వసంత గుప్త ప్రభుత్వాన్ని కోరారు. టి.డి.పి. లో ఎతిపోతల పథకాలు ఎక్కువగా ఏర్పాటు చేయాలని సూచించారు.

శ్రీగుప్త వివరణ ప్రకారం జిల్లాలోని 22 మండలాలలో వీకర కడపు నెలకొన్నది. వీరందరి త్వరలో చర్యలు తీసుకోకపోతే ఏ పంట చేతికిరాదు అక్టోబరు నుంచి మంచినీటి సమస్య తలెత్తుతుంది.

రాష్ట్రంలో మూడు జిల్లాలో 11 బి.జె.పి, యువమోర్చాకు అధ్యక్షుడుగా టి. చంద్రమౌళి ఉపాధ్యక్షుడుగా యాదగిరి. ప్రధాన కార్యదర్శిగా కె. అంజయ్య సహాయ కార్యదర్శిగా డి. రాజయ్య కోశాధికారిగా డి. వరుశరాములు, సంయుక్త కార్యదర్శిగా జి. శ్రీనివాస్ ఎన్నికైనారు.

డి. దాలయ్య, డి. రాములు, జె. నర్సింహులు వి. వెంకటరెడ్డి. వి. మల్లారెడ్డి, టి. దుర్గేశం, యం. రవీందర్ జి. వేణుగోపాల్‌రావు, టి. వెంకటేశ్వర్లు, ఎ. అగంరాజు వి. అక్కయ్య కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

విద్యార్థి వ్యతిరేక చర్యలు

రాష్ట్రప్రభుత్వ విద్యార్థి వ్యతిరేక చర్యలకు రాష్ట్ర ఎ.ఐ.వి.పి సంయుక్త కార్యదర్శి శ్రీ గోవర్ధన్ కార్యవర్గ సభ్యుడు శ్రీ బి. భూపేశ్ తీవ్రవిమర్శ తెలిపారు గత సంవత్సరం వరకు ప్రభుత్వం ఉపాధ్యాయ శిక్షణాసంస్థలో విద్యార్థులకు ప్రతి నెలకు రు. 60/- చొప్పున ఉపకార వేతనం ఇచ్చేవారు కాని ఈ సంవత్సరం నుండి విద్యార్థులకు ఉపకారవేతనం విరిపివేసినట్లు, కటించినారని, ఇట్టి శత్రుత్వ వైఖరి పేద విద్యార్థులు ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నారని వారు తెలిపారు. వెంటనే ఉపకార వేతనం మంజూరు చేయాలని లేనిచో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమంచేపట్టగలమని వారు హెచ్చరించారు.

నందిగామలో మండలి బి.జె.పి. యువమోర్చా ఎన్నికలు

సిద్దిపేట, సెప్టెంబర్ 20 :

సిద్దిపేట డివిజన్ నంగునూరు మండల బి.జె.పి, యువమోర్చాకు అధ్యక్షుడుగా టి. చంద్రమౌళి ఉపాధ్యక్షుడుగా యాదగిరి. ప్రధాన కార్యదర్శిగా కె. అంజయ్య సహాయ కార్యదర్శిగా డి. రాజయ్య కోశాధికారిగా డి. వరుశరాములు, సంయుక్త కార్యదర్శిగా జి. శ్రీనివాస్ ఎన్నికైనారు.

డి. దాలయ్య, డి. రాములు, జె. నర్సింహులు వి. వెంకటరెడ్డి. వి. మల్లారెడ్డి, టి. దుర్గేశం, యం. రవీందర్ జి. వేణుగోపాల్‌రావు, టి. వెంకటేశ్వర్లు, ఎ. అగంరాజు వి. అక్కయ్య కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

గజవేలి సమితిలో 38 పాఠశాల భవనాలు

సిద్దిపేట డివిజన్ గజవెల్లి సమితిలో 1985-86 సం॥లో వివిధ కార్యక్రమాల క్రింద రూ. 11,82,400/-లతో 38 పాఠశాలల భవనాలు నిర్మించబడుచున్నవని సమితి మండల వికాసాధికారి శ్రీ భగవాన్ తెలిపారు, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద రూ. 2,96,000/-లతో ఆరు పాఠశాలల భవనాలు రూ. 8,26,400/-లతో గ్రామీణ భూమి లేని వారి ఉపాధి పథకం క్రింద ముప్పది రెండు పాఠశాలల భవనాలు నిర్మించబడుతున్న పని తెలిపారు.

సుప్రీంకోర్టుకు వెళ్ళాలి

రిజర్వేషన్‌లపై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టుకు అపీలు చేయాలని మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శులు శ్రీ బి. నరేశ్‌కుమార్, శ్రీ ఎల్. ప్రభాకర్‌వర్మ అర్యర్థించారు. బి.సి.లపై ప్రేమ పున్నట్లయితే పెంచిన రిజర్వేషన్‌లు అమలు పరుచుటకు తగిన చర్య తీసుకోవాలని లేనట్లయితే బి.సి.ల నుండి తీవ్రవిరోధమాలు ఎదుర్కొనవలసి వస్తుందని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. (కం)

నల్లగొండ జిల్లాలో బడుతున్న వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ హాస్టల్

ఆదోని, సెప్టెంబరు 20 :

[illegible] ఎమ్మెల్యే శ్రీ రామచోటి రామయ్య ఎకరం భూమి దానం చేశారు. ఆ భూమి ప్రస్తుత మార్కెటు విలువ లక్షన్నర రూపాయలకు పైగా వుంటుంది. వ్యవసాయభూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాడానికి శ్రీరామయ్య సాదాపురం గ్రామ పంచాయితీ రు11336 చెల్లించాడు

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణానికి గాను సాంఘిక సంక్షేమశాఖ (దిసి)కు నాలుగులక్షల రుపాయలు అందజేసింది. కలెక్టరు ఉత్తర్వు మేరకు సాదాపురం గ్రామపంచాయితీ ఎమ్మెల్యే దానంచేసిన భూమిని సాంఘిక సంక్షేమశాఖకు అప్పగించడాని తీర్మానించింది. కాని భూమి యింకా రిజిస్టరు కానందువల్ల భవననిర్మాణం చేపట్టలేదు.

రిజిస్ట్రేషన్ కాకపోయిన గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో నిర్మాణం పని మొదలు పెట్టాలని సాంఘిక సంక్షేమ శాఖ భావిస్తోంది. ఏదేమయినా నిర్మాణం పనిలో జాలయాపన జరిగితే ప్రభుత్వం మంజూరుచేసిన నాలుగులక్షలు మురిగి పోతాయేమోనని సాదాపురం గ్రామస్థులు. విని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. (కం)

వనజారెడ్డి కాంగ్రెస్‌లో చేరారు

ఆదోని, సెప్టెంబర్ 20 :

స్థానిక వ్యవసాయ మార్కెటు కమిటీ చైర్మన్ శ్రీమతి కె. వనజారెడ్డి 200 మంది అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీ నుంచి విడిపోయి కాంగ్రెస్‌లో చేరిన వనజారెడ్డి ని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీ టి. జి. వసంతగుప్త అభినందించారు.

శ్రీమతి వనజారెడ్డి వివరణ ప్రకారం తెలుగుదేశం పార్టీ దాదాపు అన్ని రంగాలలోనూ విఫలమైంది. పార్టీటికెట్ల పంపకంలో నిర్లక్ష్యం వల్ల అనేకతప్పులు జరిగాయి. కార్యకర్తల పరస్పర సహకారం కాని, ఐక్యతకానీ లేదు.

ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధి కొత్త 20-సూత్రాల ఆరిక ప్రణాళిక, యితర అభివృద్ధి పథకాలు. మహిళా సమున్నత తన తన కేంద్రంతీసుకొన్న తర్వాత తనను ఆకర్షించాయని శ్రీమతి వనజారెడ్డి చెప్పారు. అందుకే తాను కాంగ్రెస్‌లో చేరానని ఆమె అన్నారు.

శ్రీమతి వనజారెడ్డితో పాటు మధిర సర్పంచ్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. తిమ్మారెడ్డి ఆరోపణ మేరకు ఆదోని తెలుగుదేశం పార్టీ వ్యవహారాలను కేవలం యిద్దరు ముగ్గురు వ్యక్తులే యిష్టారాజ్యంగా నడిపిస్తున్నారు, ఈ విషయం జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదు.

కాంగ్రెస్ పార్టీ విధానాలతో ఏకీభవించే వారందరినీ పార్టీలో చేరాల్సిందని శ్రీ వసంతగుప్త అహ్వానించారు, పార్టీ పటిష్టతకు చర్యలు తీసుకుంటామని, త్వరలో కాంగ్రెస్ కార్యాలయం ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. (కం)

ఆదోని డివిజన్‌లో తీవ్ర దుర్భిక్షం

ఆదోని, సెప్టెంబరు 20 :

ఆదోని రెవెన్యూ డివిజనులో వర్షాభావం వలన మెట్ట పొలాలు, ఎర్రమట్టి పూర్తిగా ఎండిపోయాయి. పశువులకు మేత లేక నరకంగానున్నవి. పశువులకు మేతకు అవకాశం లేదు, రైతులు తమ అప్పులు తిరిగి చెల్లించే పరిస్థితి లేదు. వ్యవసాయ కూలీలకు పనులు లేకపోవడంతో ఆర్థికపరమైన సమస్యలు తీవ్రరూపం దాల్చాయి. వీటి నివారణ పనులు చేపట్టకపోతే ఏ పరిస్థితి ఎర్రదే ప్రమాదం ఉందని వారు ఆదోని ఆర్డీఓకు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఆదోని డిమాండ్లు ఇవి :

పశువులకు బీమా చేయించాలి. అన్ని రకాల పంటలకు కొత్త రుణాలు ఇవ్వాలి. రుణాలు తప్పుకోవడానికి, పంటలు చేయించుకోవడానికి రుణాలు ఇవ్వాలి. రూ. 2 కి కిలో బియ్యం ఇవ్వాలి. యథాప్రకారం విద్యుత్ బిల్లులు రద్దు చేయాలి. ఉచితంగా పశువులకు పరిషత్ మాజీ చైర్మన్ శ్రీటి.జి.వసంత మేత సరఫరా చేయాలి, వృద్ధులకు రు. 50 పెన్షను లేదా రెండు పూటలా భోజన వసతి కల్పించాలి. పిల్లలకు పాల సరఫరా, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించాలి, లేదా ఉచితంగా కేజి. బియ్యం, రు. 2 నగదు ఇవ్వాలని న్యూలు పీజులు రద్దు చేయాలని అదనంగా బావులు వేయాలి, డివిజనులోని మెట్ట ప్రాంతాన్ని కడపు ప్రాంతంగా ప్రకటించాలి, యుద్ధ ప్రాతిపదికపై శాశ్వతమైన కడపు నివారణ పనులు చేపట్టాలి. (కర్నూలు జిల్లా సి.పి.ఐ. కార్యదర్శి శ్రీ చదువుల రామయ్య, ఆదోని మండలం సి.పి.ఐ. కార్యదర్శి శ్రీ ఓ. బాలనాగన్న, ఆస్పరి మండలం కార్యదర్శి శ్రీ లక్ష్మి రెడ్డి ఆదోని ఆర్డీఓకు ఈ డిమాండ్లున్న వినతి పత్రాన్ని అందజేశారు.

వసంత గుప్త సూచన

కర్నూలుజిల్లా కడపు నివారణకు శాశ్వత పథకాలు రూపొందించాలని జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ శ్రీటి.జి.వసంత తెలిపారు. (కం)

విద్యుత్ బిల్లుల రద్దు

నందికొట్కూరు, సెప్టెంబర్ 20 :

[illegible] ఎమ్మెల్యే శ్రీ రామచోటి రామయ్య ఎకరం భూమి దానం చేశారు. ఆ భూమి ప్రస్తుత మార్కెటు విలువ లక్షన్నర రూపాయలకు పైగా వుంటుంది. వ్యవసాయభూమిని వ్యవసాయేతర భూమిగా మార్చాడానికి శ్రీరామయ్య సాదాపురం గ్రామ పంచాయితీ రు11336 చెల్లించాడు

రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణానికి గాను సాంఘిక సంక్షేమశాఖ (దిసి)కు నాలుగులక్షల రుపాయలు అందజేసింది. కలెక్టరు ఉత్తర్వు మేరకు సాదాపురం గ్రామపంచాయితీ ఎమ్మెల్యే దానంచేసిన భూమిని సాంఘిక సంక్షేమశాఖకు అప్పగించడాని తీర్మానించింది. కాని భూమి యింకా రిజిస్టరు కానందువల్ల భవననిర్మాణం చేపట్టలేదు.

రిజిస్ట్రేషన్ కాకపోయిన గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో నిర్మాణం పని మొదలు పెట్టాలని సాంఘిక సంక్షేమ శాఖ భావిస్తోంది. ఏదేమయినా నిర్మాణం పనిలో జాలయాపన జరిగితే ప్రభుత్వం మంజూరుచేసిన నాలుగులక్షలు మురిగి పోతాయేమోనని సాదాపురం గ్రామస్థులు. విని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. (కం)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటిపారుదల శాఖ

జి. ఓ. ఆర్. టి. నెం. 821 తేది 30-6-86

నమూనా 2-ఎ

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన ఆదిలాబాద్ జిల్లా జైనాద్ మండలము దుబ్బగూడ గ్రామములో ఉన్న భూమి ప్రజాహిత కార్యాలకు అంటే పాడనాలప్రాజెక్టు న్యూటాంక్ ఫార్మేషన్ నిమిత్తము అవసరమైనట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 1923. భూసేకరణ (సవరణ చట్టము) 1923 లో 38 వ చట్టం ద్వారా సవరించిన విధముగా ఉండే 1894. భూసేకరణ చట్టంలోని 4 వ విభాగపు (1) వ విభాగములోని నిబంధనల మేరకు ఆ విషయము గురించి అందుకు సంబంధించిన వారందరి ఎరుక నిమిత్తము ఇందుమూలముగ నోటీసు ఇవ్వడమైనది. ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 4 వ విభాగపు (2) ఉప విభాగము ద్వారా లభ్యమైన అధికారాలను వినియోగించేందుకు రాజస్వ మండలాధికారి, ఆదిలాబాద్‌కు అయన నిబంధికి పనివారికి ఇందుమూలముగా అధికారమిస్తున్నారు.

ఆ చట్టంలోని 17వ విభాగపు (4) వ ఉప విభాగము క్రింద ఈ విషయంలో సత్వరమే చర్య తీసుకోవాల్సిన అవసరం వున్న దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు చట్టంలోని 5-ఎ విభాగపు నిబంధనలు ఉపయోగించి పని చేయరాదని ఇందుమూలముగా ఆదేశిస్తున్నారు.

షెడ్యూలు

జిల్లా : ఆదిలాదు మండలం : జైనూరు గ్రామం : దుబ్బగూడ.

భూమి వివరణ మెట్ట లేదా మాగాణి	యజమాని లేదా ఆక్రమణ దారుని పేరు	తీసుకోనున్న విస్తీర్ణం
11/13/2 మెట్ట పట్టా	పెందూరు గంగు తండ్రి షేక్ (పట్టాదారు & ఆక్రమణ దారు)	0-28 గుంటలు
11/14/2 ..	పెందూరు షామ్ రావు తండ్రి బాపురావు. (పట్టాదారు & ఆక్రమణ దారు)	1-19 ఎకరములు 2 మామిడిచెట్లు 2 చింతచెట్లు 3 జామచెట్లు 1 వ్యవసాయపు బావి
11/14/3 ..	డిటో	0-03 గుంటలు
11/15/2 మెట్ట పట్టా	పెందూరు షేకు తండ్రి గంగు (పట్టాదారు & ఆక్రమణదారు)	1-29 ఎకరములు 1 వ్యవసాయపుబావి 18 జామచెట్లు
11/16/2 మెట్ట	కనక లచ్చు తండ్రి దేవు	2-10 ఎకరములు
11/17/2 మెట్ట	పెందూరు భ్యామ్‌రావు (ఆక్రమణదారు & పట్టాదారు)	1.14 ..
		7-23 ఎకరము

రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అదిలాదాదు. జాయింట్ కలెక్టర్ అదిలాదాదు. ప్రభుత్వ కార్యదర్శి

తెలుగు సమాచారం Ro. No. 2950/Adl/C2/86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నీటిపారుదల శాఖ

మెమోనెం. 564/Ir-VIII/86-J

తేది. 24-6-86

5-ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్టపరిచిన సుమారు 7-23 ఎకరాల విస్తీర్ణంగల భూమి, ప్రజాహిత కార్యాలకు అంటే న్యూ టాంక్ ఫార్మేషన్ కొరకు దుబ్బగూడ గ్రామంలో నిమిత్తము

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు: 1938-1972.

ఒడలేయవి యొనరించిన నరవర యజ్ఞపియము తన మనంబునకిగు దా
వారులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములు కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్షయ నామ సం. భాద్రపద మాస బ. తదియ : ఆదివారం

1986వ సం. సెప్టెంబరు 21 ఆదివారం బ తదియ: ప. 11-32. అశ్విని: సా. 5-24. వర్జ్యం: ప 1-09 మొదలు 2-51 వరకు, రా. 3-51 మొదలు 5-35 వరకు.

1986వ సం. సెప్టెంబరు 22 : సోమవారం బ. చవితి : ప. 12-55. భరణి సా. 7-30. వర్జ్యం : లేదు.

శ్రీ క్షయ నామ సం. భాద్రపద మాస బ తథియ 21-9-1986 ఆదివారం

పశ్చిమబెంగాల్‌లో రాజీవ్‌గాంధీప్రయోగం

—*—

ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ కలకత్తావెళ్ళి పశ్చిమ బెంగాల్‌కి వివిధ అభివృద్ధి పథకాల కోసం రూ. 684 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. పశ్చిమబెంగాల్ చాలా కాలం క్రిందనే కాంగ్రెస్‌వారి అధీనం నుంచి తప్పిపోయింది. కాని అక్కడ అధికారంలో ఉన్న రాజకీయపక్షం ఒక కమ్యూనిస్టు పార్టీ. ఈ కమ్యూనిస్టుపార్టీ ఏ కాంగ్రెస్ పార్టీకి దగ్గరగా ఉండటంలేదు. తమ ప్రయోజనాలకోసం భారత మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ కొన్ని ప్రాంతీయపార్టీలతో, ముస్లింలీగ్‌తో సైతం స్నేహంగా ఉంటోంది కాని కాంగ్రెస్ (ఐ)కి వ్యతిరేకంగానే ఉంటోంది. శ్రీ జ్యోతిబసు నాయకులుగా ఉన్న ఈ రాజకీయపక్షం ఇంచుమించు ఒక బెంగాలీ ప్రాంతీయపార్టీగా వ్యవహరిస్తోందని కొందరు చమత్కరిస్తువుంటారు. ప్రపంచంలోని వివిధ కమ్యూనిస్టుపార్టీలకి ఇటు మాస్కోతోను- అటు బీజింగ్‌తోను ఏదో ఒకరకం పొత్తు ఉంటుందని ఎక్కువమంది అనుకోవచ్చు కాని స్వతంత్రంగా వ్యవహరిస్తున్నామనే కమ్యూనిస్టు నాయకులూ లేకపోలేదు. ఉత్తరకొరియాకి చెందిన కిమ్ ఇల్ సుంగ్ ఇటువంటి వారిలో ప్రథములు. భారతదేశంలో ఏమవుతుందో చెప్పటం కష్టం. భారత కమ్యూనిస్టుపార్టీ కనీసం రెండు దశాబ్దాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ వారితో స్నేహంగా ఉంటూ వచ్చిందనవచ్చు. తాత్కాలికంగా కొన్ని చిన్న విభేదాలవంటివి తలఎత్తినప్పటికీ, కాంగ్రెస్(ఐ)కి ఏ పార్టీ వ్యతిరేకంగాఉన్నా సరే ఆ పార్టీ పక్షం వహించటం భా.మా.క.పార్టీ లక్ష్యం అనుకుంటే ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ కలకత్తాలోనే శ్రీ జ్యోతిబసు ప్రభుత్వం వైఖరులని విమర్శించటంలో విశేషంలేదు.

ఒకప్పుడు కలకత్తా భారతదేశం యొక్క పారిశ్రామిక కేంద్రంగా ఉండేది. పశ్చిమబెంగాలు దేశంలో బాగా అభివృద్ధి చెందిన రాష్ట్రాలలో ఒకటిగా పేరుపొందింది. ఈ పరిస్థితి మారిపోయింది. ప్రస్తుతం పశ్చిమబెంగాలు ఇతర రాష్ట్రాలు కొన్నిటి కన్నా వెనుకబడి వున్నది. కార్మికులపార్టీ అధికారంలో ఉన్నప్పటికీ ఉత్పత్తి విషయంలోనే పశ్చిమబెంగాలువెనుకబడుతోంది.

ఇదంతా కేంద్రం నిర్లక్ష్యంవల్లనే అని బెంగాలుకి చెందిన వారు కొందరు అంటూ ఉంటారు. ఇటువంటి వాదాన్ని బలపరచటంకాని ఖండించటంకాని కష్టం. శ్రీ రాజీవ్ గాంధీ మాత్రం కేంద్రం అశ్రద్ధ చెయ్యటంలేదని నిరూపించే అంకెలని ప్రకటించగలిగారు. తమ సొంత రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కన్నా పశ్చిమబెంగాలుకి తలసరి పద్ధతిమీద ఎంత కేంద్రసహాయం లభించినదో ఆయన వివరంగా చెప్పగలిగారు. (ఇందరుప్రధాన మంత్రులని తయారుచేసినందుకు ఉత్తరప్రదేశ్‌కి ఈగతి పట్టిందని కీ.శే. రామ్‌మనోహర్ లోహియా చమత్కరించేవారు).

పశ్చిమబెంగాల్‌లో బాగా క్షీణించిపోతున్న తమ పార్టీ పేరుని పెంచుకోవటానికే శ్రీ రాజీవ్ గాంధీ ప్రస్తుతపు ధోరణిని ప్రదర్శించారనుకుంటే ఆయన ఆ రాష్ట్రంలో ఇంకాచెయ్యవలసింది ఏమి ఉండగలదన్న ప్రశ్న ఉదయిస్తుంది. తక్కిన రాష్ట్రాలలోవలెనే ఇక్కడకూడా కాంగ్రెస్ (ఐ) కేవలం విధేయులనే కాకుండా కొంచెం పేరు ప్రతిష్టలు కలవారిని ప్రోత్సహించాలి. చీనాలో రష్యాలో మొదలైన మార్పులవంటి వాటిని శ్రీ రాజీవ్ గాంధీ కూడా మొదలుపెట్టటానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అనుచరులు అన్నా ఆశ్చర్యపడనక్కరలేదు. కేంద్రం - రాష్ట్రాల మధ్య ఇచ్చిపుచ్చుకొనటాలు తప్పవు. ప్రచారం ఎలాగ ఉన్నప్పటికి రాజకీయ వాదులు అందరికీ ఈ యదార్థం తెలియకుండా ఉండదు.

కేంద్రం-రాష్ట్రం సంబంధాలు-క్లిష్ట సమస్య-2

(గతసంచిక తరువాయి)

దేశంలో విచ్ఛిన్నకర శక్తులు తల ఎత్తుతూనే వున్నాయి. ఇవి. రామస్వామి నాయకరు మన రాజ్యాంగాన్ని జాతీయ పతాకాన్ని దహనం చేయటమే కాక తమిళనాడు లోని బ్రాహ్మణులంతా అర్యులని వారిని హత మార్చమని పిలుపు నిచ్చాడు. ఉత్తరాది వారి షావులను పికెట్టు చేయటమే కాక ప్రభుత్వ పరంగా అనుసంధాన భాషగు హిందీకి స్థానం లేకుండా చేశారు. నేటికి కూడ యీయన డి. యమ్. కె. మరియు అన్నా డి. యమ్. కె. వర్గాలకు గురుమిద్యాలు. సర్వ స్వతంత్రం గల ద్రవిడ స్థానానికై ఆందోళన చేశారు ప్రాంతీయ. మత కుల తత్వాలు ప్రకోపించి చేర్పాటు ధోరణులు బలపడుతున్నాయి. ఖలిస్థాను కోరిక, నేటి వాతావరణానికి ప్రతీక అస్సాము మిజోరాంల వరస చూస్తున్నాము భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడుట వల్ల నేడు దేశంలో వున్నది ఆంధ్రులు, అస్సామీలు, బెరోనీలు, గుజరాతీలు, మహారాష్ట్రులు కన్నడిగులు, హిందూస్తానీయులు తప్ప భారతీయులు లేరు. వీరు బహుశ అండమాను దీవులందు స్వాతంత్ర్యసమర యోధులసంతతిగా మిగిలి యున్నారని తృప్తి పడాలి. జాతీయతకు, ప్రాంతీయతకు పోటీ ఏర్పడితే ప్రాంతీయతదే పైచెయ్యి కాక తప్పదు.

కాశ్మీరుకు, మిజోరాంకు యిచ్చిన ప్రత్యేక ప్రతిపత్తి జాతీయతకు చెంపపెట్టు. ఆరవ పంచవర్ష ప్రణాళిక రూపు రేఖలు తీర్చిదిద్దాలనికి ఏర్పాటుచేసిన జాతీయ అభివృద్ధి మండలి సుంతి ఆంధ్ర ముఖ్య మంత్రి శ్రీ యన్. టి. రామారావులో బహు మరికొందరు నిర్మమించగా నాటి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి అయారాష్ట్రాలకి సంబంధించినఉద్యోగులను సమావేశంనుంచి బైటకు పంపివేశారు. ఇట్టి పట్టింపులు సమైక్యతకు. రాష్ట్రాల పునర్నిర్మాణ సంఘం తమని పేదిక్షలో జిల్లాస్థాయిలో సంఘం కాంక్షల అధికారులు రాష్ట్రేతరులుండాలని సిఫారుసు చేసింది. కొంతకాలము క్రితం అఖిలభారత న్యాయోద్యోగులుండాలని ప్రభుత్వ స్థాయిలో కాంక్షించినా ఆ పని జరుగలేదు. వైద్య. విద్యా ఇంజనీరింగు శాఖలకు అఖిల భారత వుద్యోగులుంటే జాతీయ సమైక్యత బలపడుతుంది.

సంకుచిత ప్రాంతీయత మన సంస్కృతికి సంస్కారానికి. సంప్రదాయానికి కుదుద్ధము. దైవిక కర్మ కాండల సంకల్పములో "భరత వర్షే. మేరోర్మధ్యే. దక్షిణదిగ్భాగే. శ్రీశైలస్య తూర్పాస్య ప్రదేశే. గంగా. గోదావరి మధ్య ప్రదేశే" అని చెప్పుకుంటాము స్నాన సమయమందు వివిధ నదులను పేరు వరసన "గంగేచ, యమునేచ, గోదావరి, నర్మదా. సింధు. కావేరి, జవేన్విన్ సన్నిధౌకురు" అని గుర్తు చేసుకుంటాము. మన ఇంజనీర్లు మోక్షగుండ విశ్వేశ్వరయ్య మొదలు కె. యల్. రావు వరకు తయారుచేసిన పథకాల ప్రకారం గంగా, మహానది, గోదావరి, కృష్ణ, నదులను దక్షిణ నదులైన పెన్న, పాలార్, కావేరి, తామ్రపర్ణితో కలిపితే వరదలుసీటి ఎద్దడి వుండదు. ఆదిశంకరులు నాల్గు మఠములను నలుమూలల, పూరీ, శృంగేరి, ద్వారక. బదరి, లయందు స్థాపించారు. కాశ్మీర్ సందరి పర్యటన పీఠము పదిష్ఠించి తమ అద్వితీయ స్థానాన్ని నిరూపించుకున్నారు. పండితులకు కేంద్రము వారణాసి. తీర్థయాత్రల మూలంగా జాతీయ సమైక్యత పెంపొందుతుంది. పర్మపురాణరీత్యా 'దుర్లభం భారతే జన్మం'.

భారతీయులకు యీ క్రింది నిర్వచనం అన్వయిస్తుంది :-

ఉత్తరం యత్ సముద్రస్య
హిమాద్రేర్ యశ్చ దక్షిణం
వర్షంతం భారతం నామ
భారతి యత్ర సంతతి.

మనవిశాలమైన భారత దేశంలో 1960 నుంచి ప్రజాస్వామికం విజయవంతంగా సాగుతోంది. ఇంత వరకు ఎన్నుకున్న యింత ధారీ ఉత్తున ప్రజాస్వామికం విజయవంతంకాలేదని న్యాయశాస్త్ర కోవిదులు శ్రీ నానిపాల్కీవాలా సగర్వంగా చెప్పారు. ఇట్టి తరణమందు కేంద్ర-రాష్ట్రాల నడుమ సరియగు అవగాహన లేనప్పుడు అపార్థాలు అపోహలు పుట్టువున్నమోకాయి. కేంద్రం, రాష్ట్రాలకు అన్యాయం చేసిన పుదాహరణలు లేకపోలేదు. అవి స్వయం కృతాపరాధాలు కూడా పుంటాయి.

కేంద్రప్రభుత్వం అంటే రాష్ట్రములనుంచి ఎన్నికైన ప్రతినిధులే కదా: కేంద్రాన్ని సవతిరల్లిలో పోల్చటం హేతురహితం. కొందరు ముఖ్య మంత్రులు తమ లోటుపాట్లకు కేంద్రాన్ని నిందిస్తారు. కేంద్ర రాష్ట్రాల నడుమ సహకారము పుటయకారకం. విమర్శ అవదుల నతిక్రమించరాదు. కేంద్ర రాష్ట్రాలనడుమ కావలసినది సహకారమగాని సంఘర్షణ కాదు. కేంద్రం రాష్ట్రాలు అధికార విని యోగమందు బాటికి దిగరాదు. కేంద్రానికి లోగడ రాజ ప్రతినిధిగుండే అసాధారణ అధికారాలు సంక్రమించలేదు. దాని అధికారం సైద్ధాంతికము గాని నియంత్రణముండి పుత్పన్నమైనదికాదు. కేంద్రం బలీయంగా వున్నంతమాత్రాన రాష్ట్రాలు బలహీనపడవు. రాష్ట్రాలు తమ పరిధిలో స్వతంత్రముగా నుండవచ్చును. కొన్ని పరిస్థితులలో కొన్ని రాజకీయ పార్టీలు అనుకొని తంపుగా సంఖ్యాబలము సంపాదించినపుడు జాతీయ క్షేమానికి భంగం రాకుండా చూడాలి. రాజ్యాంగము దేశముయొక్క సుస్థిరతను, సమగ్రతను,స్వాతంత్ర్యాన్ని కాపాడాలి.

మనసంపన్నమైన సంప్రదాయాల ద్వారా రాజ్యాంగం యొక్క లక్ష్యాలను ఆదర్శాలను కాపాడాలి. రాజ్యాంగాన్ని గౌరవించి పలక్షణంగా అమలు పరిస్తే సవరణం అవసరంపుండదు. రాష్ట్రాలు ఆర్థిక రంగంలో పూహించినంతగా వృద్ధికాలేదు. రాష్ట్రాలు పాలితాలో పరిశ్రమలు, వ్యవసాయోత్పత్తి పంపిణీపున్న ప్రజాదేశాన్ని పురస్కరించుకుని కేంద్రం కత్తిరపెత్తనము చేయవచ్చును. పార్లమెంటు 1951లో పరిశ్రమలఅభివృద్ధి, క్రమబద్ధము కొరకై చేసిన చట్టముద్వారా 93 శాతం పరిశ్రమలు కేంద్రం అధికారం క్రిందకు వచ్చాయి. ఇట్టిపరిస్థితి రాజ్యాంగ దిక్కరణ క్రిందకు వస్తుంది. కేంద్రం రాష్ట్రాలను త్రోసి రాజనే పరిస్థితి ఏర్పడింది.

(యింకావుంది)

—పండ్రంగి రాజేశ్వరరావు.

ఆది నిష్ఠూరమే మేలు!

'ఆడ పిల్లయి పుట్టడం కన్నా అడవిలో మానయి పుట్టడం మేలు' అనుకుంటూంటారు కొంతమంది ఆడవాళ్ళు. అడవిలో మానుని అటవీ రక్షణ శాఖవారు జాగ్రత్తగా రక్షిస్తూంటారు. మానువలన ఆదాయం వుంటుంది గదామరి. కాని ఆడపిల్లంటే మైనస్సాయిరి మరి.

ఈ మధ్య పేపర్లో చదివేను- పుట్టబోయే బిడ్డ ఆడపిల్లా, మగ పిల్లవాడో ముందరగానే తెలుసుకొనేంతటి జ్ఞానాన్ని విజ్ఞాన శాస్త్రం సంపాదించిందట. ఆ విజ్ఞాన శాస్త్రం సహాయంతోనే ఆడపిల్ల పుడుతుందని ముందుగానే తెలుసుకుని అబార్షన్ చేయించుకుంటున్నారట.

ఈ విషయం గమనిస్తే యిటీవలి సమాజంలో స్త్రీకి వున్న విలువ మనకి బాగా అర్థమవుతుంది. అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరంమేలని భావిస్తున్నాడ తల్లిదండ్రులు. ఆడపిల్లంటేనే ఎవరి పిల్లో అని. మన యింటినుండి వెళ్ళిపోవలసిన పిల్లే అనే భావం పుట్టుకతోనే ప్రారంభం అవుతుందిగదా. సంతానంలో కొన్ని ప్రదేశాలలో ఆడపిల్ల పుట్టగానే చనిపోయినట్లుగా మంత్రాలతో సంస్కారం చేసేస్తారుట. నిజమే లెండి! ఒక మధ్యతరగతి సంసారంలో ఒక ఆడపిల్లకి పెళ్ళంటే పాతికవేలు ఖర్చు తప్పనిసరిగా ఆ గృహస్థు పెట్టవలసి వస్తుంది. ఈ పెరిగే ధరలలో కుటుంబ నిర్వహణకు పోను ఒక్కొక్క ఆడపిల్లకి కనీసం పాతికవేలు ఖర్చు పెట్టాలంటే కష్టమే గదా మరి!

శ్రీ పురుషుల కణముల సంయోగాన్ని విట్టి ఆడపిల్ల గానీ, మగపిల్లవాడు గానీ పుట్టడం జరుగుతుందని విజ్ఞాన శాస్త్రజ్ఞులు కనిపెట్టేరు. 'ఎక్స్' క్రోమోజోములతో 'ఎక్స్' క్రోమోజోములే కలిస్తే ఆడపిల్ల పుడుతుందనీ 'ఎక్స్' తో 'వై' క్రోమోజోములు కలిస్తే మగ పిల్లవాడు పుడతాడనీ నిర్ణయించేరు. మానసిక శాస్త్రం ప్రకారమయితే వేరనుకోండి.

కానీ యీ మధ్య 'ఎంబ్రస్' అనే శాస్త్రజ్ఞుడు 'వై' క్రోమోజోమ్‌కి చలనవేగం ఎక్కువఅని కనుగొని ఆ వేగాన్ని తగ్గించే పద్ధతికూడా కనుగొన్నాడట. దాని ఫలితంగా ఎక్కువగా మగపిల్లలే కలిగే అవకాశం వుందట.

మరి యీ విధంగా రామరాను మగవారి సంఖ్య ఎక్కువయి. ఆడవారి సంఖ్య తగ్గిపోతే ఆదికాలంలో లాగా స్త్రీలకోసం యుద్ధాలు చేసికొనే రోజులుకూడా రావచ్చేమో! ఏమయినప్పటికి వరకట్న సమస్య కొంతవరకూ తగ్గుతుందేమో వేచి చూడాలి.

— శేషభట్టరు సీతాదేవి

గణేశ సృష్టి

ఆర్యా, 7-9-86 నాటి ఆంధ్రపత్రిక అనుబంధంలో వెలువడిన "గజేశుని సృష్టించడం విజ్ఞానశాస్త్ర చర్యే" అను శ్రీరమేష్‌బాబు వ్యాసంపదివి వ్రాస్తున్నా.

వ్యాసకర్త తన వ్యాసంలో ఆస్తికులందరికీ ఆరాధ్యదైవం శ్రీ మహాగణాధిపతి సృష్టిలోగల దైవచర్యం నమ్మనటివి విజ్ఞానశాస్త్ర చర్యదుగా చెప్పబూని సాహసమే చేశారనిపిస్తోంది.

ఇంతకూ పార్వతీదేవి శ్రీగణాధిపతిని సృష్టించడానికి వాడిన నలుగుపిండిలో ఏఏ వస్తువులు కలుస్తాయి? / ఏఏ వస్తువులలో కర్పనం,నక్రజని మొదలగు మూలకములున్నాయి?

ఇవి మరెందరినో దూనియుంటాడు. చూస్తూంటారు గదా? వాళ్ళలో పేరెవరి తల, ఇవి దృష్టిలోని అపాయకరమైన కిరణపుంజంవలన తెగిపోయినట్లు పురాణాల్లో కనబడదే!

ఆయుర్వేద విరోమణి, రాజరాజేశ్వర శర్మ. 16-2-9, లక్ష్మణరావువీధి, పూర్ణానందంపేట, విజయవాడ-10.

వెంటనే నియమించాలి!

ఆర్యా. కర్తవ్య నిర్వహణలో మంచి పేరు సంపాదించుకొని, నీతికి, నిజాయితికి అనుగుణంగా అనుసరించే ప్రభుత్వ అధికారి శ్రీ ఎ.వి.ఎస్. రెడ్డిని సస్పెండ్ చేయడం సమంజసంగా లేదు. ప్రభుత్వము నందలి లోపాలను విమర్శిస్తే తప్పులేదు. రాష్ట్రాధిపతియైన గవర్నరును నేటి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు ఎన్నో పర్యాయములు బాలహీనంగా విమర్శించడం జరిగింది. అలాంటప్పుడు శ్రీ రామారావుపై ఎవరు చర్య తీసికొనాలి? కాన రాష్ట్ర ప్రభుత్వము సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దుచేసి శ్రీ ఎ. వి. ఎస్. రెడ్డిని తిరిగి విధులలోకి ఆహ్వానించాలి.

ఎం. శివాజీ, ఎం. వి. ఆర్. బాల విహార్, మోదుకూరు - 522 321.

జిజ్ఞాస

ఆర్యా! మహాజ్ఞాని, యోగివద్యుడగు, పేమన పద్యములలో- కొన్ని సంపూర్ణ భావము, తెలియవిని గలవు: దృష్టాంతము నకు ఈ క్రింది పద్యం కుదుడు:

విత్తులేని యట్టి వృక్షమొక్కటి పుట్టె
"ఫలముపువ్వు మొదట బత్రిలేదు
స్వాదు లేదు చూడ సాపాటునకు లెస్స
దీనిభావమేమి తెలుపు పేమ."

అని పద్యమొకటి వున్నది: ఈ పద్య భావమేమిటో, విజ్ఞులు- పద సద్వివేచనచే పరిశీలించి, మాయొక్క జిజ్ఞాసను, సంశయమును వివృత్తిజేయవలయునని మా అభ్యర్థనము- అభిలాష: భావరహితముగ నున్న ఈ పద్యమును భావ సహితముగ తెలియజేయగలరు.

జి. యమధర్మరాజు. జి. నటరాజ్ (సోదరులు). ఏ. అండ్ టి. క్వార్టర్స్ నెం 10. శ్రీకృష్ణదేవరాయల నగర్, ఆదోని 518301.

గమనించండి

ఆర్యా. మన 'ఆంధ్రపత్రిక' లో ప్రతిదినమూ ప్రచురించే 'గంటల పంచాంగము'లో 'క్షయ' నామ సంవత్సరమునకు బదులు 'క్షయ' అను పొరపాటు ముద్రణ జరుగుతున్నది. గమనించగలరని ఈ లేఖ వ్రాస్తున్నాను.

కె.వి.వి. సత్యప్రసాద్, పెనుమర్రు. 534 268.

విపరీతబుద్ధి అరిష్టహేతువు

ఆర్యా మన భారతదేశములో అష్టాదశ దేవీ పీఠములో శ్రీశైల మహాక్షేత్రములో గల శ్రీ భ్రమరాంబ దేవీ పీఠము ప్రఖ్యాతి బడచినది అని అందరు ఎరిగినదె ఇచ్చట అగమన శాస్త్రసుసారము పేర శాస్త్ర వైదిక ధర్మ సనాతన సాంప్రదాయ శుద్ధముగా బ్రాహ్మణులకు అర్చకులచే ప్రాచీన కాలము నుండి అర్చించబడుచు భక్తులు ప్రసన్నురాలు అయి కోర్కెల నీడెర్చు చున్నది. ఇంత శక్తి యముగా అర్చన జరిగించె దేవాలయము మరియొకటి లేదు. ఈ స్థితిలో కొంత మందికి విపరీత బుద్ధి కలిగి అమ్మవారి అభిషేక కాలము నందు భక్తుల వద్ద నుంచి డబ్బు తీసుకొని వారిని ఆ సమయములో అభిషేకము చూచుటకు అమోదించుటకై దేవస్థానము కమిటి వారిచే తీర్మానము చేయు ప్రయత్నంలో ఉన్నారు. ఈ విషయం శ్రీశైల పరిధియందు కూడా ప్రచురించడం జరిగినది. ఈ వార్త భక్తుల హృదయంలో అశనిపాతము వలె బాధ కలుగ చేసినది. దీని వల్ల ముందు దేశ ప్రజలకు దేశమునకు ఎటువంటి విపత్తు రానున్నదో భయపడుచున్నాడు. గోదావరి వరదలవల్ల నష్టపడిన ప్రజలు ఇంకా గట్టెక్కలేదనే విషయం అందరకు తెలిసినదే. ఇందులకు గురించి లోగడ జరిగిన ఒక యదార్థ విషయమును దేవస్థానము యాజమాన్యం వారి ఎదుట ఉంచటమైనది. పూర్వము ఒక దేవాదాయశాఖ కమీషనరుగా ఉండిన వానుదేవరావుగారు శ్రీశైల మహాక్షేత్రమునకు దర్శింప వచ్చినప్పుడు అర్చకులతో ఇట్లు చెప్పిరి. "శాస్త్రిగారు రేపు అమ్మవారికి అభిషేకము చేయు కాలములో నేను ఉండి చూడవలెనని కోరిక గలదు." అనగానె అర్చకుడు "అమ్మవారి అభిషేక కాలములోనే నే కళ్ళు మూసుకొని అభిషేకముచేసి అలంకరణ చేస్తాను. కనుక అందరు చూడటానికి వీలులేదు" అంటూఉండగా ఆ ప్రక్కనే నిలుచుని ఉన్న దేవస్థానము ఉద్యోగి చలపతిరావుగారు "అయ్యా మీ అభిప్రాయము సంచిదికాదు. ఎందుకంటే మీ తల్లిగారు స్నానము చేస్తుంటే మీరు చూడవలెనని కోరటము ఒక సబబా అట్టిది ఈ జగన్మాత స్నానముచేయు కాలములో చూడటము అట్టిదె కాగలదు" అనగానే కమీషనరుగారు తమ అభిప్రాయమును మార్చుకొనుటము జరిగినది. ఈ విషయం నాకు చలపతిరావుగారు చెప్పటం జరిగినది. ఈ పరిస్థితులలో మన దేవస్థానము పరిపాలకులకు ఇటువంటి విపరీతమైన దుష్ట అభిప్రాయము కలుగటం దేశమునకు అరిష్ట హేతువే. అశ్లీలమైన సినిమాలను మానవత్వముగల వారందరు గర్హించి పత్రికలలో విమర్శలను వ్రాస్తూ ఉండటం మనం చూస్తూనే ఉన్నాము. విస్పష్టమనము తెలిసి ముట్టుకున్నా తెలియక ముట్టుకున్నా కాంటము తథ్యము అనేది అందరకు తెలిసినదే. కాన దేవదాయ అధికారులను ఇటువంటి అభిప్రాయమును ఉపసంహరించుకుంటు అమ్మవారిని క్షమార్పణ కోరుకోవలసినదిగా భక్తుల భక్తపున కోరుచున్నాము. ధర్మో రక్షతి రక్షితః.

ధర్మ ప్రచారక పోతుకూచి సుబ్రహ్మణ్యం. పోతుకూచివారివీధి, గాంధీ నగరం, విజయవాడ- 520003.

చలపతి-గణపతి — కళాభి



లేఖలు

లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు లేఖలు

కార్టూన్

తీప్పనవే

ఆర్.పద్మజ చౌదరి

(గత సంచిక తరువాయి)

4 అలసత్వంచేసి తీరా బయలుదేరాక ప్రొద్దుపోయిందని అవుచేయదానికి యెత్తుగడ లవన్నీ అని ఆమెకు బాగా తెలుసు. అయినా తెలియనట్లే అమాయకత నటించింది. అతని బందారం కవిపెట్టినట్లు తెలిస్తే అతనికి మహా కోపం. ఆ ప్రకోపంలో అటుపైపుమందే నడుక్కుంటావడం మొదలుపెట్టి "వెళ్ళడానికి వీల్లేదు... యిప్పుడేమంటావు!" అని పదాలు చేసినా చేస్తాడు. అతడికి కోపం తలిగినా, వుక్రోషం వచ్చినా వట్టడం మహాకష్టం. పనివిల్లిని లాలించినట్లు లాలించి, బుజ్జగించి, ప్రతిమాలి, పదే పదే తన తెలివితక్కువతనాన్ని వొప్పుకొని. సారీలు చెప్పుకుంటేగానీ ఆ ప్రళయం ముగియదు. ఆ ప్రళయానికి అవకాశం కల్పిస్తే మధుసటి దినం వరకూ తన ప్రయాణం వాయిదా పడటం ఖాయం. అతని అభిమతమూ వెరవేరుతుంది, ఇలా నాలుగు వాయిదాలు పడ్తే వొదిన పుట్టింటికి వెళ్ళిపోతుంది.

"వచ్చే నెల మనం కోణార్క్, భువనేశ్వర్ సందర్శించదమన్న కుర సందర్భంలో పిల్లలకు వాళ్ళ నీలిబస్ పూర్తిచేసి పెట్టే మా పెద్దాయన సంతోషిస్తాడు కదా అని!" అన్నాడు అక్కడే స్టూలుమీద కూర్చుంటూ.

ప్రణయ తరిగిన బెండకాయ ముక్కలు ప్రక్కనపెట్టి వుల్లిగడ్డలూ, టమాటాలు తీసుకుంది, ఛర్త మాటకు క్షణం తొట్రుపడింది. మొన్న వేసవి సెలవుల్లో కాశ్మీర్ వెళ్ళొచ్చాడు, డబ్బు దండిగానే వదిలింది. ఇప్పుడు వచ్చినట్లు ముందూ వెనకా చూడకుండా ఖర్చుచేస్తే కొండలు మాయం తరిగిపోకుండా వుంటాయా?

శివాజీ మహా ఖర్చుదారి. అతని నెలజీతం మొదటి వారంలోనే అయిపోతుంది. ఇంట్లో ఖర్చులకు సయాపైసా యివ్వనక్కర్లేకపోయినా, యిష్టమొచ్చినంత డబ్బు తీసుకుని వాడుతూ వుంటాడు. ఆ చిన్న టౌన్‌లో వుంటూ గూడా నెలకు వందలకొద్దీ రూపాయల్ని పెట్రోలుకోసం ఖర్చుచేస్తాడు. ఆదివారం రాగానే విజయవాడ బయల్దేరి "ఒవర్ ముక్కద్దర్ బాలా బాగుంటిది, త్వరగా బయల్దేరు" అంటాడు ముందుగా యేమాత్రం హెచ్చరిక యివ్వకుండా.

వాతావరణంలోని యిలాటి హఠాత్పరిణామానికి ప్రణయ మొద్దు విస్తుపోయి, అతడి తొందరపాటుకు మీట్ కాలేక యింకా లేట్‌చేసి విసిగిస్తుంది. ఇప్పుడామెకు భర్త యెప్పుడు, యెందుకు, యెలా ప్రవర్తిస్తాడన్న పూర్తిగా అవగాహనైంది.

నాలుగ్గంటలకు కాలేజీ వదిలితే నాలుగుంబావుకు యింట్లో మెట్టి వదిలేసి మాయమవుతాడు. కాలేజీ పనివేళల్లో ఛప్పిపోతే అతడెక్కడ వుంటే ప్రణయ అర్థం వుండాల్సిందే. స్నేహితుల యిళ్ళకే కావచ్చు, కాలేజీ పంక్షనుకైనా అవ్వవచ్చు సినిమాకైనా కావచ్చును. యేదీ కాకపోతే షికారు కవ్వవచ్చు ప్రక్కన ప్రణయ లేకుండా అతడు వెళ్ళడం వారి పెళ్ళి అయ్యాక యెవ్వరూ చూడలేదు. [illegible] పడుతుంది

ఒకసారి అర్జంటుగా కోడిగ్రుడ్లు కావాల్సివచ్చి "త్వరగా వెళ్ళొస్తాను. ఎగ్సు పట్టుకురారా చిన్నా" అంది లలితాంబ. 9-6-72

అపూట స్నేహితులు భోజనానికి వస్తున్నారు. పని మనిషికి విరాలపట్టం ప్రణయ కూడా బిజీగా వుంది. ఈపిరి పీల్చను ప్రత్యేకంగా [illegible] చెప్పించ నవుసరం లేదు కాబట్టి లలితాంబ వూపిరి పీల్చగలుగుతోంది.

ఎగ్ బాక్సు యిచ్చి వెనక్కు తిరుగుతున్న ప్రణయతో "త్వరగా రా..." అన్నాడు జాన్‌గా.

ఆమెకు విజంగానే అర్థంకాలేదు.

"ఎక్కడకు?" అంది పాపం అమాయకంగా.

అంతే.

శివాజీ చేతిలో పెట్టెను విసిరి నేలపేసి కొట్టాడు.

అతడి వుగ్రావతారాన్ని చూచి ఆమె బిత్తరపోయింది ముందు.

తనను బయటకు పని చేయమన్నందుకు కాదు అగ్రహం. తన మాటను భార్య అర్థం చేసుకోలేక పోయిందన్న అవేశం. ఆమె తననే అంటిపెట్టుకుని వుండాలన్న పులబాటం లేదన్న వుక్రోషం.

లలితాంబ గదిగదా వంటిల్లోనుండి ముందు హాల్లోకి వచ్చి మీదకు కొంగు లాక్కుని త్వరగా వెళ్ళమ్మా" అంది.

(ఇంకా [illegible])

ntist
elope
184,
0030
Cosmo
110067

ఉత్తరకాం
—యమిశుల పద్మకిశ్వా
తేది. 7-10-1986

1ప సర్గ

—: నా మాట విను :—

అగచ్ఛ రాక్షస శ్రేష్ఠ : వాక్యం శృణు మమోదితం
యత్త్వయా చోద్యతం వీర : కుంభకర్ణం మతిమాషి

ఇలా రా రాక్షసేశ్వరా : నా మాట విను. నువ్వు పెకలించ
ఉచితమైన కుంభకర్ణం సమాచారం చెప్తాను విను.

ఏతద్ధి పూర్వ ఇస్యాస్రీర్ కర్ణాభరణ మీక్ష్యతాం
ఏతత్పతిత వజ్రైవ మత్ర భూమౌ మహాబల :

అన్యత్పర్వత సాపేహి పతితం కుండలాదసు
ముకుటం వేది సామీప్యే పతితం యుద్యతో భువి

ఇది మా వంశీయులలో ఒకనిది. అతని పేరు హిరణ్యకర్ణాభరణం ఇది. ఇంకొకటి కొండచరియమీద పడింది. తూలిపడింది. అదంతా యుద్ధ సమయమంథు జరిగింది. చెప్తాను విను.



నగరంలో పోలీసులు ఒక ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుండి స్వాధీనం చేసుకున్న డైనమైట్లు. ఇంర ప్రేలుడు వస్తువులు.

బి.సి.లను చీల్చడమే ఎన్టీఆర్ లక్ష్యం

(1వ పేజీ తరువాయి)

దలాలు, పురపాలక, సహకార సంఘాలకు తెలుగుదేశం ప్రభుత్వం వెంటనే ఎన్నికలు నిర్వహించాలని శ్రీ అంజయ్య కోరాడు.

గ్రామ పంచాయితీలకు మండలాలకు పార్టీయేతరంగా ఎన్నికలు జరపాలన్నది తన వ్యక్తిగత అభిప్రాయమని అయన చెప్పాడు.

ఎన్నికలు జరగని చోట్ల కొంత అశాంతి ఉంటుందని అయన అంటూ, హైదరాబాదు నగరపాలక సంఘానికి ఎన్నికలు జరిపినందువల్లే మొహరం, గణేశ్ నిమజ్జన ఉత్సవాలు ప్రశాంతంగా జరిగాయని అన్నాడు. ఈ ఉత్సవాలు కాంతియుతంగా జరిగినందుకు ప్రజలకు అయన ధన్యవాదాలు చెప్పాడు.

డాక్టర్ చెన్నారెడ్డి కాంగ్రెస్‌లో చేరుతారా?

మాజీ ముఖ్యమంత్రి నేషనల్ డెమోక్రటిక్ పార్టీ అఫ్ ఇండియా అధ్యక్షుడు డాక్టర్ మర్రి చెన్నారెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకొనేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయా అని ప్రశ్నించగా "నాకు ఆ సమాచారం తెలియదు" అని శ్రీ అంజయ్య అన్నాడు.

శ్రీ ప్రణబ్ ముఖర్జీ ప్రభృతులు ప్రవాసి శ్రీ రాజీవ్‌గాంధీపై ఆరోపణలు చేస్తూ రాష్ట్రపతికి ఇచ్చిన విజ్ఞప్తి పత్రాన్ని గూర్చి అడగ్గా, అది అతి భంగం చెందినవాడు నిస్పృహతో చేసిన దుర్యి అని అయన అన్నాడు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా మీరు నియమితులవుతున్నారా అని ప్రశ్నించగా "వెంగళరావుగారు బాగా పనిచేస్తున్నారు. మేమంతా అయనకు మద్దతు ఇస్తున్నాము అని జవాబిచ్చాడు.

వరదదెబ్బతిన్న ప్రాంతాలలో వ్యవసాయ కార్మికులు పనులులేక బాధపడుతున్నారనీ, అందువల్ల ప్రభుత్వం వారికి ఆర్థిక సహాయం, లేదా ఉచితాలనుఇవ్వాలని అయన కోరాడు.

వరద బాధితుల సహాయార్థం కాసు వెయ్యిరూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధికి, మరోవెయ్యి రెడ్ క్రాస్ సొసైటీకి విరాళంగా ఇచ్చామని శ్రీ అంజయ్య చెబుతూ, వరదబాధితుల సహాయానికి త్వరగా విరాళాలు అందజేయ వలసిందిగా కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశాడు.

పత్రికా ప్రతినిధుల సమావేశానికి హాజరయిన శాసనమండలి మాజీ సభ్యుడు శ్రీ ఎ. చక్రపాణి వెనుకబడిన తరగతుల సంఘ నాయకులపై పోలీసులు జరిపిన లాఠీ చార్జిని ఖండించాడు.

ఆసియా క్రీడల పోటీల ప్రారంభోత్సవ విశేషాలు

సియోల్, సెప్టెంబర్ 20:

పదవ ఆసియా క్రీడల ప్రారంభోత్సవ సమయంలో స్వల్పంగా చినుకులు పడినా ప్రేక్షకులు చెక్కు చెదరకుండా దాదాపు మూడుగంటల సేపు వేడుకలను ఉత్సాహంగా తిలకించారు.

విన్యాసాలు ప్రారంభమయ్యే ముందు గతంలో జరిగిన కొమ్మిది ఆసియా క్రీడోత్సవాల విశేషాలను పెద్ద వీడియో తెరపై ప్రదర్శించారు. న్యూఢిల్లీలో 1951 లో జరిగిన మొట్టమొదటి ఆసియా క్రీడల ప్రారంభ సమయంలో ప్రేక్షకులకు చేతులు ఊపుతున్న అధ్యక్షుడు దాక్టర్ రాజేంద్రప్రసాద్ కనిపించారు.

వివిధ దేశాలకు చెందిన క్రీడాకారులు విన్యాసాలు జరుగుతుండగా, ఆయా దేశాల విశేషాలను తెరపై చూపించారు. ఆయా దేశాల జండాలు, వారు పాల్గొంటున్న పోటీల వివరాలు, క్రీడాకారులు, అధికారుల సంఖ్య తెరపై చూపించారు. భారత క్రీడాకారుల బృందం విన్యాసం చేస్తుండగా, "సారే జహాసే అచ్ఛా, హిందుస్తాన్ హమారా" గీతాన్ని వినిపిస్తూ, తెరపై గుజరాతి కానవద నృత్యం "గాల్బా"ను ప్రదర్శించారు.

విన్యాసాల అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలలో పాల్గొన్న ఎత్తైన విదేశీ జట్టుగా భారత్ జట్టుకు అపూర్వ గౌరవం లభించింది. దక్షిణ కొరియా సాంస్కృతిక బృందాలతో పాటు పదిమంది మణిపురి, ఎనిమిది మంది హిమాచల్ కానవద నృత్యకళాకారులు ప్రదర్శనలిచ్చారు.

గూడ్స్ బండి బోగీలు పట్టాలు తప్పాయి

హుబ్లీ, సెప్టెంబర్ 20:

దక్షిణ మధ్య రైల్వే హుబ్లి-మిరాజ్ సెక్షనులో లోండా సమీపాన ఒక గూడ్స్ బండిలోని ఆరు బోగీలు పట్టాలు తప్పడంతో రైళ్ళ రాక పోకలకు అంతరాయం ఏర్పడింది.

మిరాజ్‌కు వెళ్ళే మహాలక్ష్మి ఎక్స్‌ప్రెస్ మిరాజ్-బెంగుళూరు కిట్టూరు ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులను బస్సులలో పంపారు. మిరాజ్, హుబ్లీల మధ్య పాసింజరు బండిని కూడా రద్దు చేశారు.

జి. మాణిక్యరావు ఎన్నిక

హైదరాబాద్, సెప్టెంబర్ 20:

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి అధ్యక్షుడుగా రెండవ దఫా శ్రీ జి. మాణిక్యరావును తిరిగి ఎన్నుకున్నారు. ఆయన మూడేళ్ళ వరకు ఈ పదవిలో ఉంటారు.

జలగం పర్యటన

హైదరాబాద్, సెప్టెంబర్ 20:

మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్రకరువు పరిస్థితులు నెలకొని, అతలివాతలు సంభవించినట్లు వార్తలు రావడంతో జిల్లాలో పరిస్థితిని స్వయంగా తెలుసుకొనేందుకు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు ఈనెల 29-30కి అక్టోబర్ 1వ తేదీలలో అజిల్లాలో పర్యటిస్తాడు.

ఇండ్లు పూర్తయినా స్వాధీనం చేయలేదు

కదిరి, సెప్టెంబర్ 20:

గృహకల్ప పథకం క్రింద ఎల్ ఐ జీ ఎం ఐ జీ గ్రూపువారికి అనంతపురంలో ఐదేళ్ల క్రితం నిర్మించిన గృహాలను, రిజిస్ట్రేషను దస్తావేజులు, నిర్మాణం ఖర్చులో సగభాగం చెల్లించినవారికి నేటికీ కేటాయించలేదు. దాదాపు వందగృహాలు నిర్మించారు. గృహాలకు విద్యుచ్ఛక్తి బిగించినా కరెంటు యింకా యివ్వలేదు.

అభ్యర్థులు ఆయా గ్రూపులకు చెందిన గృహాలకు వంద, మూడువందలు, వెయ్యి రూపాయల చొప్పున రిజిస్ట్రేషను ఫీజు చెల్లించారు. కొందరు నిర్మాణ వ్యయంలో సగం చెల్లించారు. మొత్తం దు. 19 వేలు చెల్లించినవారు కూడా వున్నారు.

ఈ ఏడాది ప్రారంభంలోనే అభ్యర్థులకు ఇండ్లు కేటాయిస్తామని అధికారులు చెప్పారు. ఇప్పటికీ లొమ్మిదినెలలు దాటినా గృహాలను స్వాధీనం చేయలేదు. అప్పు తెచ్చి డబ్బు చెల్లించినవారు యిటు వడ్డీలు చెల్లిస్తూ అటు బాడుగిండ్లకు అద్దెచెల్లిస్తూ రెండు విధాలుగా నష్టపోతున్నారు. (కం)

అక్కినేని జన్మదిన వేడుకలు

హైదరాబాదు, సెప్టెంబరు 20:

ప్రముఖ నటుడు, తెలుగు అక్కినేని నాగేశ్వరరావు ఈరోజు తమ 62వ జన్మదిన వేడుకలను విరాడంబరంగా అన్నపూర్ణా స్టూడియోస్‌లో జరుపుకున్నాడు. కుటుంబ సభ్యులు, మిత్రులు, బిలేభరులు పాల్గొన్నారు. పేర్వేత ప్రాంతాలనుంచి అడబిడ్డులనిండా అభిమానులు వచ్చారు. అక్కినేనికి జేజేలతో శుభాకాంక్షలు తెలిపారు.

కరతాళ ధ్వనుల మధ్య అక్కినేని జన్మదినం 'కేక్'కట్ చేశాడు. ఈరోజునే ఎన్. ఎస్. క్రియేషన్స్ వారి కొడా చిత్రం కూడా ప్రారంభమయింది. అక్కినేని, ఆయన కుమారుడు నాగార్జున యీచిత్రంలో కూడా తండ్రీకొడుకులుగా నటిస్తున్నారు.

నల్గొండలో ఇద్దరు యువకుల హత్య

నల్గొండ, సెప్టెంబరు 20

నల్గొండ నుండి శేరుపల్లిగోటం గ్రామానికి వెళుతున్న 20 సంవత్సరాల వీరభద్ర శంకరయ్య, 18 సంవత్సరాల మహేశ్వరం వెంకటేశ్వర్లులను కర్రలతో పొడిచి హత్యచేశాడు. నల్గొండ-నాగార్జున సాగర్ రహదారిలో నల్గొండకు 12కి మీ దూరంలో ఈ దుర్ఘటన జరిగింది. ఇది మతోన్మాద తర్యత అని పోలీసు వర్గాలవారు తెలిపారు. డి. ఐ. జి. శ్రీరాం కుమార్ నల్గొండలో పరిస్థితిని సమీక్షిస్తున్నాడు.

జిల్లాకలెక్టరు శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి, జాతివ్యతిరేక శక్తులకు హెచ్చరిక చేశాడు. శనివారం నాడు విద్యార్థులకు సెలవుప్రకటించాడు. హత్యల వార్త తెలిసి పట్టణ ప్రజలు భయభ్రాంతులకు లోనయ్యారు. కొన్ని షాపులు తెరవలేదు. అదనపు పోలీసు దళాలు గస్తీ తిరుగుతున్నాయి. సగటుజీవి కర్యూ తేకపోయినా, వీధులన్నీ నిర్మానుష్యంగా వున్నాయి. (కం)

సిద్దిపేట డివిజన్‌లో రక్షితనీటి సరఫరా

సిద్దిపేట, సెప్టెంబర్ 20

సిద్దిపేట పంచాయతీ రాజ్ డివిజన్‌కు 1986-87 సంవత్సరంలో రు 55.18 లక్షలతో 18 రక్షిత నీటి సరఫరా ఎండ్ ముదు మంజూరయ్యాయని డివిజనల్ ఇంజనీర్ శ్రీ విఠల్‌రావు తెలిపారు. 1986-86 సంవత్సరం రు. 38.52 లక్షల వ్యయంతో 28 రక్షిత నీటి సరఫరా ఎండ్ కాలు మంజూరు చేసినట్లు, నిర్మాణ కార్యక్రమం చేపట్టినట్లు అయన తెలిపాడు. (కం)

గ్లామోర్గన్ జట్టులో రవిశాస్త్రి చేరిక

లండన్, సెప్టెంబరు 20:

ఇంగ్లాండు కౌంటీ క్రికెట్‌క్లబ్బు "గ్లామోర్గన్" తమ విదేశీ ఆటగానిగా భారతదేశానికి చెందిన ఆల్ రౌండర్ రవిశాస్త్రిని రెండు సీజనులకు చేర్చుకొంది. ఈ మేరకు రవిశాస్త్రితో ఒప్పందం కుదుర్చుకొంది. గ్లామోర్గన్ జట్టుమంచి ఇటీవల తొలగించిన వాకిన్స్ బాట్స్‌మెన్ జావేద్‌మియాందాద్ స్థానంలో రవిశాస్త్రిని తీసుకున్నారు.

పాల బూత్ అయోమయ పరిస్థితి

హైదరాబాదు, సెప్టెంబర్ 20:

పోచమ్మగూడలోని 1901వ నెంబరు కొంబూత్ కుమారు బాలగు నెలలుగా అయోమయ పరిస్థితిలో ఉన్నప్పటికీ పరిశ్రమ అధికారులు పట్టించుకోవడం లేదు. ఇప్పుడిక్కడ యీ బూత్ ఉన్న పాలు అమ్మే వాడుకు లేకపోయేస్థితి కూడా వచ్చింది. ఈరోజు వరకు ఇక్కడ పాలు తీసుకొంటున్న పాడులు రేపటి నుంచి ఎలా జేయాలో తోచడంలేదు అంటున్నారు

ఈ బూత్‌ను నిర్వహించే ఆసామి కొన్ని అవకతవకలు చేసాడని దాదాపు బాలుగునెలల క్రితం పారిశ్రమ వాడు తొలగించాడు. మరో వ్యక్తికి కాంట్రాక్టు ఇచ్చేవరకు-తాత్కాలికంగా యీబూత్‌లో పాలుసరఫరా చేయడానికి మరో బూత్ కాంట్రాక్టర్‌కు నియమించాడు. అయితే నాన్నడు,ఆబూత్‌కు ఈబూత్‌నుంచి దాదాపు కిలోమీటరు దూరం ఉంటుంది. గతంలో ఉన్న కాంట్రాక్టరు పాడిపరిశ్రమసంస్థకు దు. 2506 వరకు బాకీ వున్నాడట అదాబాకీ అంతా కొత్తగా వచ్చేవాడు కట్టాలని అధికారులు అంటున్నారట. అయితే మొదట వేయి రూపాయల డిపాజిట్ ప్రభుత్వోద్యోగి హామీ ఉంటేనేగాని పాలబూత్ కాంట్రాక్టు ఇవ్వరు. మరి కాంట్రాక్టరు దాకీపడితే, హామీ ఉన్నవారి నుంచి వసూలు చేయకుండా, కొత్తగా వచ్చేవాడికి కట్టమనడం ఏమి పద్ధతో అధికారులకే తెలియాలి. కొత్తగా వచ్చే వాడు ఇందుకు ఒప్పుకోడు కనుక ఇక బూత్‌ను ఎత్తివేస్తారేమో తెలియదు. ఇక్కడ పాల అమ్మకాన్ని సక్రమంగా అమ్మే ఏర్పాటుచేయటానికి కూడా అందోళన జేయాలా అనిపౌరులు ప్రశ్నిస్తున్నారు.

ఆర్థిక వ్యవస్థకు మళ్లీ ప్రోత్సాహం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:

విదేశీద్రవ్యం పరిస్థితి మెరుగైనందున 86-87 ద్రవ్య సంవత్సరంలో భారత ఆర్థిక వ్యవస్థ మళ్ళీ ప్రోత్సాహం కలిగించేదిగా నెమ్మదిని అర్థిక పరిశోధన విషయాల జాతీయ మండలి సూచించింది.

ఏప్రిల్ - జూన్ కాలానికి ఆర్థిక వ్యవస్థ తీరు తెన్నులు సమీక్షిస్తూ 'మార్జిన్' పత్రికలో యీమండలి ఎగుమతుల పెరుగుదల రేటు గమనించదగినవిగా వర్ణించింది. ఈపరిణామం ఆశాజనకంగా ఉన్నట్లు పేర్కొన్నది.

రబీ ధాన్యాల పంట లక్ష్యాని కంటే తక్కువగానే వున్నది, పారిశ్రామిక వుత్పత్తి గూడా 85 - 86 లక్ష్యాన్ని అందుకోలేకపోయింది. ఇది ఏడవ ప్రణాళికలో మొదటి ఏడాది.

అయితే అర్థిక వ్యవస్థ సంతృప్తికరంగా నడుస్తున్నట్లు కనుపించింది. ఇది యీ సమయంలో అసాధారణమయిన విషయం ఏమీకాదు. వర్షాలు రాగానే పరిస్థితి మెరుగయ్యే దోరణిలోనే వున్నది.

1985-86లో 4 శాతం పెరుగుదల కనుపించింది. కనుక 86-87లో జాతీయ దాయంలో 4.5 శాతం పెరుగుదల అంత కష్టమయినది కాదు.

బడ్జెట్ కొరత చాలా ఎక్కువగా వున్నప్పటికీ, వర్షాలు సరిగాకురవక పోయినా 85-86లో ధరలు మరుమాగుడు మాత్రమే పెరగడం గమనార్హం.

పారిశ్రామిక వుత్పత్తి పెరుగుదల లక్ష్యానికి తక్కువగానే జరిగినా పెట్టుబడుల పరిస్థితి చాలా ఆరోగ్యకరంగా వున్నది. పెట్టుబడుల మార్కెట్ బాగా బలం పుంజుకున్నదని యీ సమీక్షలో మండలి విశదం చేసింది.

దేశ వాణిజ్యరంగంలో కొంత కొరత కనుపించినా ఐకాయిల చెల్లింపు పరిస్థితి క్షీణించలేదు. కొన్ని వర్గాలవారు యీ విషయమై సందేహ పడ్డారు. అయితే ఐకాయిల చెల్లింపు పరిస్థితి సంతృప్తికరంగా వుందని, ఇక ఫరవాలేదని యిప్పుడే భావించడం సమంజసంకాదని మండలి స్పష్టం చేసింది.

రిజర్వు నిధులు నాలుగైదు నెలల దిగుమతుల విలువను మించిలేవు. నిధుల స్థాయిని యింతకు అధారంగా తీసుకోవాలి. ద్రవ్యవిధికి ఋణాలు, వడ్డీల తిరిగి చెల్లించడం ప్రారంభమయింది. కనుక రిజర్వు నిధులపై యిది అదనపు భారం కావచ్చు.

విదేశీ భారతీయుల నుంచి డబ్బు రావడంపై సందేహాలు అలాగే వున్నాయి. పశ్చిమాసియా దేశాలలో అర్థిక కార్యకలాపాలు తగ్గిపోతున్నాయి. కనుక దీని పరిణామం భారతీయులు స్వదేశానికి డబ్బు పంపడంపై కనుపిస్తుంది. విదానికి యీ పంపే డబ్బుతో మూడింట రెండు వంతులు పాశ్చాత్య దేశాలనుంచే వస్తోంది.

ఇప్పుడు కీలకమయిన అంశం ఎగుమతుల పెంపుదల దీని ద్వారా మన విదేశీ రంగానికి కాస్త బలం చేకూరుతుంది.

పోలీసుల చిత్రహింసకు శ్రీనివాస్ బలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 20:

బెల్లంపల్లి నివాసి శ్రీ ముదునూరి శ్రీనివాస్ (22) పోలీసుల చిత్రహింసల వల్ల మరణించాడనీ, ఈ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని సి.పి.ఐ. శాసన సభ్యుడు శ్రీ జి. మల్లేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆదిలాబాద్ జిల్లా బెల్లంపల్లిలో ఆగస్టు 15వ తేదీన హత్యగావింపబడిన శ్రీ రాజు మొగిలి హత్యకేసులో విచారణకై అతని స్నేహితుడైన శ్రీ శ్రీనివాస్‌ను గత నెల 19న పోలీసులు స్టేషన్‌కు తీసుకు వెళ్ళినట్లు శ్రీ మల్లేశ్ శనివారం పత్రికల వారికి చెప్పాడు.

నిర్బంధంలోకి తీసుకున్న పోలీసులు శ్రీ శ్రీనివాస్‌ను విడుదల చేయలేదనీ, కోర్టులో కూడా హాజరు పరచలేదని అయన చెప్పాడు.

అయితే 23వ తేదీ సాయంత్రం బెల్లంపల్లిలోని శ్రీ అక్కల రామస్వామి యింట్లో ఉరిపోసుకున్నట్లు పోలీసుల ద్వారా తెలిసిందనీ, ఈ విషయమంతా ఆ యింటికి దగ్గరగా ఉన్న శ్రీ శ్రీనివాస్ రక్షిదండ్రులకు పోలీసులు కంటె ముందు తెలియలేదని అయన తెలిపాడు.



ఆ యువకుని తల్లిదండ్రులకు తెలియకుండానే పంచనామాచేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్ళి, అది ముగిశాక, పోలీసులే మృతదేహాన్ని దహనం చేశారని అయన చెప్పాడు.

పెళ్ళికాని యువకుడు చనిపోతే తాము దహనం చేస్తామనీ, తమ అభిప్రాయాన్ని పాటించకుండా పోలీసులు తమ కుమారునికి దహన క్రియలు చేశారని ఆ యువకుని తల్లిదండ్రులు శ్రీమతి ముదునూరు పోసమ్మ, శ్రీ ముదునూరు రాజలింగు అశ్రుకుయనాలతో పత్రికలవారికి విన్నవించారు.

ఈ కేసును ఆత్మహత్యగా పోలీసులు చిత్రీకరించారని శ్రీ మల్లేశ్ ఆరోపిస్తూ దాద్యులైన పోలీసులను వెంటనే సస్పెండ్ చేసి, యీ కేసుపై న్యాయవిచారణ జరపాలని కోరాడు.

ఈ యువకుని తల్లిదండ్రులు ముఖ్యమంత్రికి వినతి పత్రాన్ని సమర్పించగా, దీనిపై సి. బి. సి. ఐ. డి. చే విచారణ జరిపిస్తామని శ్రీ రామారావు చెప్పారని శ్రీ మల్లేశ్ చెబుతూ, ఈ విచారణవల్ల న్యాయం జరుగుతుందన్న నమ్మకం తనకు లేదని అయన అన్నాడు.

ఎ.పి.ఎస్ పునర్నియామకానికి వినతి

అనంతపురం, సెప్టెంబర్ 20:

సీనియర్ ఐ. ఎ. ఎస్. అధికారి శ్రీ ఏ. వి. ఎస్. రెడ్డి రాష్ట్ర మాజీ సైనికోద్యోగుల సంఘం సమాఖ్య అధ్యక్షుని హోదాలో రాష్ట్ర ప్రభుత్వ పని తీరును విమర్శించినందుకు సస్పెండు చేయడాన్ని ఏ. పి. డి. ఆర్. జిల్లాశాఖ ఒక ప్రకటనలో ఖండించింది. ప్రభుత్వ దుర్వ్యయం, చెడు విధానాలను విమర్శించే హక్కును ప్రజలు ప్రజాస్వామిక హక్కుగా సంస్థ పేర్కొంది,

బ్రిటిష్ కాలం పాలకులు రూపొందించిన ప్రవర్తనా నియమావళిని యథాతథంగా పాలకులు ఈ నాటికి ఉద్యోగులకు వర్తింపు జేయడాన్ని సంస్థ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ టి.వి. ఐనవరావ్, శ్రీ కె. కరుణాకరన్ నిరసించారు, ఉద్యోగులు కూడా ప్రజలేనని, వారికి కూడా తమ ప్రాథమిక హక్కులను వినియోగించుకునే స్వేచ్ఛ వుండితీరాలని వారు అభిప్రాయపడ్డారు. ఈ కారణంగా శ్రీ రెడ్డిపై సస్పెన్షన్‌ను రద్దు చేసి తిరిగి అయనను వెంటనే ఉద్యోగంలో చేర్చుకోవాలని కోరారు. ఇందుకోసం ఆందోళన చేస్తున్న వారందరికీ తమ సంస్థ మద్దతు నిస్తుందన్నారు. ప్రజాస్వామ్య శక్తులన్నీ మద్దతు నివ్వాలని కూడా కోరారు

నేషనల్ ఫండ్ సభ

అనంతపురం నేషనల్ ఫండు లిమిటెడ్ మహాజన సభలో కార్యాలయ నివ్వాదికి నెల జీతం దొనకగా యివ్వాలని తీర్మానించారు. మూడు డైరెక్టర్ల స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు.

జాతీయ దాయం పెరుగుదలరేటు

బొంబాయి, సెప్టెంబర్ 20:

యదార్థమయిన జాతీయ దాయం పెరుగుదల రేటు 85-86లో 4శాతం వుంటుందని అంచనా వేసినట్లు రిజర్వు బాంక్ ఆఫ్ ఇండియా వార్షిక నివేదికలో పేర్కొనబడినది. 6శాతం లోపు యీ రేటు వుండడం వరుసగా యిది రెండవ ఏడాది. 1985 జూలై 1 - 86 జూన్ 30 మధ్యకాలానికి సంబంధించిన యీ నివేదిక విడుదల చేయబడింది.

అయితే పెరుగుదల రేటు యింకా అధికంగా వుండగల పరిస్థితులు ప్రస్తుత అర్థిక వ్యవస్థలో బలంగానే వున్నాయని తెలుపబడింది.

ప్రణాళిక బోర్డు సమావేశం

అనంతపురం జిల్లా ప్రణాళిక బోర్డు సమావేశం 29వ తేదీన జిల్లా పరిషత్తు సమావేశం హాలులో జరుగుతుంది. చిన్న నీటి పాడుదల, గ్రామీణ క్రాంతి పథకం, యితర అభివృద్ధి కార్యక్రమాలు గురించి సమావేశంలో చర్చిస్తారు. మంత్రి శ్రీ కె. జానారెడ్డి అధ్యక్షత వహిస్తారు. (వి)

పంచాయతీ కార్యాలయ భవనాలు ప్రారంభం

బోధన్, సెప్టెంబర్ 20:

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కార్యక్రమంలో రు. 40వేల వ్యయంతో జంకంపేట గ్రామంలో నిర్మించిన పంచాయతీ కార్యాలయ భవనం. కల్యాపూర్ గ్రామంలోని పంచాయతి కార్యాలయ భవనాలను రాష్ట్ర విద్యామంత్రి శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు ప్రారంభించారు. అజీంగంజ్, బోధన్‌లో రు 1లక్ష 60వేల వ్యయంతో నిర్మించనున్న పాఠశాల భవనానికి శంకుస్థాపన చేశారు.

జంకంపేట సభలో మాట్లాడుతూ అయన గత మూడు సంవత్సరాలలో బలహీనవర్గాలవారి గృహ నిర్మాణ కార్యక్రమంలో నాలుగులక్షల 60వేల గృహాలు నిర్మించామని అన్నారు. దీనికిగాను రు. కోటి 60 లక్షల వ్యయం చేశామని తెలిపారు. బడుగు ప్రజల సంక్షేమ పథకాల నిర్వహణకు రాష్ట్రంలో ప్రతి ఏటా రు. 350 కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు.

నవిపేట సభలో మాట్లాడుతూ అయన గత మూడు సంవత్సరాలలో 4488 ప్రాథమిక పాఠశాలలు ప్రారంభించామని, త్వరలో మరో మూడువేల ప్రాథమిక పాఠశాలలు ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇంతవరకు వెయ్యి ప్రాథమికోన్నత పాఠశాలలు. వెయ్యి ఉన్నత పాఠశాలలు, 120 డిగ్రీ కళాశాలలు ప్రారంభించామని తెలిపారు. ప్రాథమిక పాఠశాలలో దృశ్యశ్రవణ విద్యా బోధన ప్రవేశపెడతామని తెలిపారు.

జూనియర్ కళాశాలలు కోడుకానే గ్రామ ప్రజలు ప్రభుత్వ నిబంధనల మేరకు తగిన ప్రాథమిక సౌకర్యాలు కల్పిస్తే, జూనియర్ కళాశాలలు నెలకొల్పుతామని అన్నారు. ఉన్నత పాఠశాలలు నెలకొల్పడానికి గ్రామ ప్రజలు రు. 30 వేలు విరాళంగా సమకూర్చాలని తెలిపారు. వచ్చే సంవత్సరం 5వ తరగతివరకు అందరు విద్యార్థులకు ఉచితంగా స్కూలు యూనిఫారం సరఫరా చేస్తామని అన్నారు. విద్యాశాఖ వార్షిక బడ్జెట్ రు. 250 కోట్ల నుండి రు. 650 కోట్లకు పెరిగిందని బోధన్‌లో అన్నారు.

ఈ కార్యక్రమాలకు ఎమ్మెల్యే శ్రీ షకీరుద్దీన్ బాబుఖాన్ అధ్యక్షత వహించారు. తెలుగుదేశం పార్టీ రెవెన్యూ మండల అధ్యక్షులు శ్రీయుతులు శేషగిరిరావు, భూపతిరెడ్డి, బోధన్ సబ్‌కలెక్టర్ పి. సుబ్రహ్మణ్యం, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ రాఘవేంద్రస్వామి, వయోజన విద్యాశాఖ ప్రాజెక్టు అధికారి శ్రీ కిషన్ రావు, బి.డి.వో. శ్రీ నారాయణరావు, తదితర అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు. (కం)

తాగుబోతు మంత్రికి ఉద్వాసన

హరారే, సెప్టెంబరు 20

మద్యపానలోలుడైన ఒక జింబాబ్వే మంత్రిగారి పదవి పూడిపోయింది.

ఆగస్టు 26నుండి సెప్టెంబరు 6వరకు యిక్కడ జరిగిన ఆఫ్రికనేతరాల ఐక్యరాజ్య సమావేశ సమయంలోజింబాబే కార్మిక ఉపమంత్రి శ్రీ అలెక్సిమా మడ్డింగ్వా గారు నిరంతరం మద్యపాన గోష్ఠిలో నిమగ్నులై వున్నారట.

అపుడు గాడవ ఎక్కడివస్తువడిందంటే అయన సమావేశాలందు శ్రీలంక అధ్యక్షుడు శ్రీ జయవర్దనేకు సహాయకుడుగా వుండాలి. కాని పానం తాగి వుండటంవల్ల యీ విధంగా అయన హాజరుకాలేదు. దానితో శుక్రవారంనాడు అయన మంత్రి పదవికి ఉద్వాసన అయిపోయింది

తాగితే తాగాడుకానీ కాస్త మంచీ చెడా చూసుకో వద్దటండీ!

ఉత్తమ ఉపాధ్యాయుడు రాజా అల్లాబక్స్

ప్రొద్దుటూరు, సెప్టెంబర్ 20 -

ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికయిన శ్రీ రాజా అల్లాబక్స్‌కు ఉపాధ్యాయ దినోత్సవంనాడు జాతీయ బహుమతి యిచ్చారు.

శ్రీ రాజా అల్లాబక్స్ హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు. కడపజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. వి. నాయుడు, సమితి అధ్యక్షుడు శ్రీ ఆర్. చంద్ర ఓబులరెడ్డి 1968లో ఆయనకు

బంగారు పతకం, ప్రశంసా పత్రం బహూకరించారు. 1977లో జిల్లా స్థాయిలో బహుమతి గెలుచుకున్నప్పుడు అప్పటి జిల్లా కలెక్టరు శ్రీ పి. ఎల్. సంజీవరెడ్డి అల్లాబక్స్‌ను సన్మానించారు. 1984లో ఉపాధ్యాయ దినోత్సవం నాడు రాష్ట్రస్థాయి అవార్డు, రజత పతకం, ప్రశంసాపత్రం లభించాయి. మాజీ ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు సన్మానించారు. (కం)

మురళీ శవం విశాఖకు తరలింపు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 20

ఇక్కడ బందరరోడ్డులో పోలీసు స్టేషన్‌లో అనుమానాస్పద పరిస్థితులలో మృతిచెందిన నేవీ సీమన్ టి. మురళీధరన్ మృతదేహాన్ని శనివారం ఉదయం నావల్ పోలీసు అధికారులు విశాఖపట్నంకు తీసుకువెళ్ళారు.

వైద్య కళాశాలవారి సహాయంతో మృతదేహం కొన్ని రోజులపాటు చెడిపోకుండా వుండేలా అవసరమైన చర్యలు తీసుకొని నావల్ పోలీసు అధికారులు తీసుకొని వెళ్లారు.

నావల్ పోలీసు అధికారి ముఖర్జీ నాయకత్వాన శుక్రవారం సాయంత్రం యిక్కడకు వచ్చిన అధికారుల బృందం అర్థరాత్రి వరకు నగరంలోని అనేక ప్రాంతాలను సందర్శించి ఈ సంఘటనతో సంబంధంవున్న అన్ని వర్గాల వారిని. పోలీసు అధికారులను ప్రశ్నించి వివరాలను రాబట్టుకొన్నది.

మురళి పూర్తి ఆరోగ్యవంతుడని, ఎటువంటి చిత్తభ్రమణంలేదని నావల్ పోలీసు అధికారి ముఖర్జీ అర్థరాత్రి యిక్కడ చేసిన ప్రకటన స్థానిక పోలీసు వర్గాలలోను, వార్త తదిసిన పౌరులలోను పెద్దకలకలం, సంతలనం సృష్టించింది, మురళికి మతిస్థిమితంలేదని యిక్కడ పోలీసు అధికారులు చేస్తూవచ్చిన వాదన అప్రకటనతో వీగిపోయింది.

స్థానిక పోలీసు అధికారులు 5వటవున్ పోలీసు స్టేషన్‌లో ఉరిపోసుకుని ఆత్మహత్య జేసుకున్నాడని చెప్పిన ప్రకటన నావల్ పోలీసు అధికారులకు అంత సంతృప్తిని కలిగించలేకపోయిందని ఆ అధికారుల బృందం వైఖరివిబట్టి అనిపిస్తోంది. ముఖ్యంగా నావల్ అధికారులను కలసిన స్థానిక వ్యక్తులుకూడా తమ అనుమానాలను వ్యక్తంచేసి జుగ్గంగా కేసును విచారించాలని కోరారు. వీటి ప్రభావం ఏమిటన్నది వేచిచూడాలి.

రక్షణదళం ఉద్యోగి సివిల్ పోలీసు స్టేషన్‌లోనే చనిపోవడం అనేది కొత్తగా వున్నదని, ఇటువంటి కేసులలో నిబంధనలు ఏమి సూచిస్తున్నాయో పరిశీలించి ముందుకు పోవలసి వుంటుందని శుక్రవారం రాత్రి నావల్ పోలీసు అధికార బృందంలోని ఒకరు ఈ ప్రతినిధి వద్ద వ్యాఖ్యానించారు.

సంఘటన జరిగిన మొదటి రెండు రోజుల్లోను యిక్కడ పటంధీర పోలీసు సిబ్బందిలో కనిపించిన బిగువు నావల్ పోలీసు అధికారులు రావడం, విచారణ జరపడంతో సడలిపోయి అసౌకర్యంగా కనిపిస్తున్నారు.

పోస్టుమార్టమ్ నివేదిక ఒకటి రెండు రోజులలో మేజిస్ట్రేయిల్ అధికారులకు అందగలదని భావిస్తున్నాడు.

మురళి మృతి చెందిన సంఘటనపై న్యాయ విచారణ జరపాలని హ్యూమన్ రైట్స్ సొసైటి కోరింది, అర్బన్ పోలీసుల పాశవిక, అనాగరిక వైఖరి మురళీధరన్ బాధుకు దారితీస

మౌలాలీలోని ప్రశాంతనగర్ కాలనీలో గణపతి ఉత్సవాల సందర్భంగా శ్రీ కృష్ణరాయ బారం ప్రదర్శించారు. దుర్యోధనుడుగా శ్రీ వీరయ్య, శ్రీ కృష్ణుడుగా శ్రీ వాడపల్లి సర్వేశ్వరరావు, అర్జునుడుగా శ్రీ ప్రసాదరావు నటించారు.

రేసుల ఎంపికలు

హైదరాబాదు, సెప్టెంబరు 20: ఆదివారం 21-9-86) నాడు జరిగే రేసుల ఎంపికలు.

1వ రేసు :
1 గ్రౌండ్ సెట్టర్ 2. ట్రావిసో

2వ రేసు :
1 ప్రిన్సెస్ అఫ్ భాగ్యనగర్ 2 సండే కోర్ట్

3వ రేసు :
1 బాలేస్టీన్ 2 స్వీట్ కాండే

4వ రేసు :
1 థండరింగ్ డాలర్ 2 పెరల్ స్టార్ 3 హేపీ వెంచర్

5వ రేసు :
1 ముక్తిదాన్ 2 రాయల్ అపీల్

6వ రేసు :
1 క్యూడ్ కోబ్రా 2 సమ్మర్ నైట్ 3 బ్లాక్ మండా

7వ రేసు :
1 ఎవర్ సోషార్స్ 2 రైమండ్ రోజ్

8వ రేసు :
1 ఫాస్టు పాసేజ్ 2 గ్రీన్ పాస్టర్స్ 3 స్వీన్ మిన్.

డేస్ బెస్ట్ : ఫాస్ట్ పాసేజ్
జాక్ పాట్ : 3, 4, 5, 6, 7
ట్రిబుల్ : 5, 6, 7.
తనాల : 4, 6, 8

మంచో దారి చూపండి : కొజ్జాల సంఘం ఆవేదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 20 : "మేము నపుంసకులమే; అయితే మాత్రం ఏం ? మీలాంటి మనుషులం కాదా? మీలాగా బతికే హక్కు మాకు లేదా? మేము మీకు ఏం ద్రోహం చేశాము? మమ్మల్ని అవహేళన చేస్తారు ? మీలో కలవనీయకుండా అంటరాని వాళ్ళుగా చూస్తారెందుకు?" "మేం గడవదాటి బయటకువస్తే కుర్రకారే కాదు. వంచిన నడుమెత్తలేని వృద్ధులుకూడా మమ్మల్ని వేధించడానికి ప్రయత్నిస్తారెందుకు. మామీద బూతు మాటల బాణాలు వదులుతారెందుకు?"

"మహాజనులారా?" మామీద దయ చేసి సానుభూతి చూపకండి మాదొక సామాజిక, మానవీయ సమస్య దాన్ని మీరు సహృదయంతో అర్థం చేసుకొండి. మీలాగా బతికే హక్కు-హక్కు రూపంలో మాకివ్వండి" అని అఖిల భారత హిజ్డా (కొజ్జాల) కల్యాణ్ సమితి ఉపాధ్యక్షులు షామా అభ్యర్థించారు.

"దప్పళ్లుకొడుతూ, పాటలు పాడుతూ, శతాబ్దాలుగా కడుపు చేత పట్టుకు తిరుగుతున్న మాకు ఉపాధి కల్పించటానికి ప్రభుత్వం పూనుకోవాలి, శాసనసభలలో మాకు ప్రాతినిధ్యం ఇప్పించండి. మా ప్రతిభా పాటవాలు వెలికి తెచ్చేందుకు అవకాశాలు కల్పించండి" అని షామా కోరారు.

ఇప్పుడు 28ఏళ్ళున్న షామా ఒకప్పుడు యువకుడు బలవంతంగా జరిగిన విక్స్‌మార్పిడిలో నపుంసకుల కోవలో చేరిపోయాడు. "దేశం మొత్తంమీద ఉన్న 11లక్షల కొజ్జాలలో 95శాతం మంది నాలాగ బలవంతపు మార్పిడికి గురైనవారే. సహజకాపగ్రస్తులు కాదు" అని షామా బాధపోయాడు.

కొజ్జాలు తమవర్గానికి సంఖ్యాబలం సమకూర్చేవడానికి బలవంతంగా సెక్స్ హార్మోనులు జరిపిస్తున్నారు. దీనిని చట్టపరంగా నిషేధిస్తే చాలామంది యువకులుబతికి బట్టకట్టగలరు" అని షామా సూచించాడు.

ఇటీవల ఓటింగ్ హక్కులు కూడా సంపాదించుకున్నారు కొజ్జాలు. వీరి జీవన సౌకర్యంకోసం కృషి చేస్తున్నట్లు సమితి అధ్యక్షుడు శ్రీ బైరాతిలాల్ బోలా తెలిపాడు. ఏళ్ళతరబడి వ్యభిచారుల పునరావాసానికి ఆయన కృషి చేస్తున్నాడు.

రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయం తక్షణం ప్రకటించాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, సెప్టెంబరు 20 :

విద్యార్థులు విద్యా సంవత్సరం నష్టపోకుండా ఉండేందుకు రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి వెంటనే ప్రకటించాలని సీనియర్ హరిజన, గిరిజన నాయకులు విజ్ఞప్తి చేశారు.

మాజీ మంత్రి శ్రీ సి. రాజనరసింహ నివాసంలో మరో మాజీ మంత్రి శ్రీ జి. వెంకటస్వామి అధ్యక్షతన ఆదివారం సమావేశమైన సీనియర్ హరిజన, గిరిజన నాయకులపై విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి శ్రీ జె.వి. ముత్యంరావు ముఖ్య అతిథిగా విచ్చేశారు.

నగర కాంగ్రెస్ సంఘ హరిజన, గిరిజన విభాగ కన్వీనర్ శ్రీ జి. నరహరి సోమవారం పత్రికా ప్రకటనలో పై విషయాలను తెలియజేస్తూ మాజీ మంత్రి శ్రీ ఎం.అర్. క్యాంరావు నివాసంలో ఈనెల 21న తిరిగి సమావేశమవ్వాలని ఈ నాయకులు నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

మాజీమంత్రులు శ్రీ గోకారామస్వామి శ్రీ సి. దాస్, మాజీపార్లమెంటు సభ్యులు శ్రీ కోటవున్నయ్య, శ్రీ నందిఎల్లయ్య ప్రభృతుల నాయకత్వంలో త్వరలో విశాఖపట్టణంలో పెద్దఎత్తునకోస్తాసదస్సు నిర్వహించనున్నట్లు అయన చెప్పారు.

ఇది ఇలా ఉండగా, ఆంధ్రప్రదేశ్ రిజర్వేషన్స్ పరిరక్షణ సంస్థకు చెందిన 200 మంది టాంకుబండ్ వద్ద బుద్ధ పూర్ణిమ కార్యక్రమంలో క్రమదాన కార్యక్రమంలో పాల్గొన్నట్లు సంస్థ కన్వీనర్ డాక్టర్ నీలకంఠేశ్వరరావు తెలియజేశారు.

ముకీదరరావు సంఘ వివేదికను యథాతథంగా అమలు జరపాలనీ, హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు అపీలు చేయాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నాగార్జున సాగర్, నెల్లూరు, నల్గొండ, మెదక్‌లలోని జిల్లా సమ సంగ్రామ పరిషత్‌లు తమ సంస్థకు పూర్తి సహకారాన్ని ప్రకటించాయని అయన తెలిపారు. రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని అయన ఖండించారు.

బాబులాల్ అగర్వాల్ కన్నుమూత

హైదరాబాద్, సెప్టెంబర్ 20 :

గత నలభై ఏండ్లుగా వస్త్ర వ్యాపార రంగంలో ప్రఖ్యాతిపొందిన శ్రీ బాబులాల్ అగర్వాల్ మరణించాడు. వీరికి 72 ఏండ్లు. వీరు జంటనగరాలలో హిందీ ప్రచారానికి చాలా కృషి చేశారు. వీరికి అనేక సాంఘిక సాంస్కృతిక సంస్థలతో సంబంధాలున్నాయి. దక్షిణభారత ప్రాంతానికి రాజ్‌కమల్ చీరల విక్రయసంస్థ అయిన బాబులాల్ శివశంకర్ ఎగ్జిబిషన్ వీరు నిర్వహించిన సంస్థలలో ఒకటి.

నేడే చూడండి
విజయవంతమైన 82వరోజు



తారకరామ హైదరాబాద్ 2-30 6-15 9-30
మనోహర్ సికింద్రాబాద్ 2-15 6-30 9-30
రామయ్య చిత్రమందిర్ వరంగల్ (ఉదయం ఆటలు)
కిన్నెరసాని ఖమ్మం (ఉదయం ఆటలు)
ప్రభాత్ విశాఖపట్నం (ఉదయం ఆటలు)
హనుమాన్ మహబూబ్‌నగర్
భవానీ భద్రాచలం రంగా కోదాడ
— రామకృష్ణ రిలీజ్

నేడే చూడండి ! నేడే చూడండి !
నేడు 4 ఆటలు



విశ్వశాంతి ఎంటర్‌ప్రైజెస్ వారి
కె.మురళీమోహనరావు
నిర్మాత వి.విజయప్రసాద్
దర్శకత్వం టి.నారాయణదాస్
శ్రీనివాసాఫిలిమ్స్

సంధ్య 70ఎంఎం హైదరాబాదు 11-00 2-15 6-00 9-00
కుమార్ 70ఎంఎం కాచిగూడ (రోజు 2ఆటలు) (ఉ. 10-30 & మ. 1-30 గం. కు)
అంజలి సికింద్రాబాద్ 11-00 2-15 6-00 9-00
మీరా ఎ/సి- హైదరాబాద్ 11-00 2-15 6-00 9-00
శీష్‌మహల్ అమీర్‌పేట 12-00 3-00 6-45 9-45
శ్రీదేవి ఎ/సి చిలకలగూడ 12-00 3-00 6-45 9-45
తిరుమల ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 11-00 2-15 6-00 9-00
శ్రీరమణ అంబర్‌పేట 12-00 3-00 6-45 9-45
రామచంద్ర ఎ/సి మల్కాజ్‌గిరి 11-00 2-15 6-00 9-00
నవరంగ్ ఎ/సి జాంబాగ్ 12-00 3-00 6-45 9-45
శోభన బాలానగర్ 11-00 2-00 6-00 9-00
శ్రీనివాస రామచంద్రాపురం 12-00 3-00 6-45 9-45
కోణార్క్ ఎ/సి దిల్‌సుఖ్‌నగర్ 12-00 3-00 6-45 9-45
సీతారామ వరంగల్ 12-00 3-00 6-45 9-45
వెంకట్రామ వరంగల్
శ్రీదేవి హనుమకొండ
పవన్ విశాఖపట్నం
భారత్ కరీంనగర్
శకుంతల థియేటరు మిర్యాలగూడ

అడ్వాన్సు బుకింగు: సంధ్య 70 ఎంఎం మరియు కుమార్ 70 ఎం.ఎం నందు రోజు ఉ. 11 గం. నుండి మ. 1 గం. వరకు & సా. 4 గం. నుండి 5 గం. వరకు గలదు.
— శ్రీనివాస ఫిలింస్

విజయవంతమైన 8 వ సంయుక్త వారం
రోజు 3 ఆటలు

గమనిక :- ఈ చిత్రంపై ప్రత్యేక కార్యక్రమం ఈరోజు రాత్రి 9-30 గం.లకు హైదరాబాద్ వివిధ భారతి వాణిజ్య ప్రసార విభాగం నుండి విని ఆనందించండి.

మురళీమోహన్ నిర్మాత తాతినేని ప్రకాశరావు దర్శకత్వం కొత్తపల్లి రాజకుమారి
శ్రీనివాసఫిలింస్ వారి మాగంటి వెంకటేశ్వరరావు సమర్పణ

సంధ్య 35 ఎం ఎం హైదరాబాద్ 2-15 6-00 9-00
నటరాజ్ ఉ. 11-30 గం.కు
రాధిక మల్కాజ్‌గిరి
నటరాజ్ కరీంనగర్
అశోక్ విశాఖపట్నం
కిన్నెరసాని ఖమ్మం
— శ్రీనివాస ఫిలింస్

గొప్ప సాహసకృత్యాలతో కూడిన వెస్టర్న్ చిత్రం
క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది
స్కై లైన్ 70ఎంఎం ఎ/సి జపీర్‌బాగ్
రోజూ 4 ఆటలు 1-45 3-45 6-45 9-45

"సిల్వరాడో"

కొద్ది టికెట్లు మాత్రమే మిగిలి వున్నాయి. ఉ. 11 గం. నుండి సా. 6 గం. వరకు కొండంత నిర్విరామంగా తెరచి వుండును. త్వరపడండి.

విజయవంతమైన 26వ సంయుక్త వారం
రోజూ 3 ఆటలు

నిర్మాత డి.రామానాయుడు

సుదర్శన్ 35mm ఎ/సి హైదరాబాద్ 2-30 6-00 9-00
రేపటి నుండి అంజలి సికింద్రాబాద్ రోజూ ఉదయం 11-00 గం.లకు
కాకతీయ 70mm (వరంగల్)
సుందర్ (ఖమ్మం)
నాజ్ కామారెడ్డి
నటరాజ్ విశాఖపట్నం
బాలకృష్ణ కరీంనగర్ (ఉదయం ఆటలు)
శ్రీరామ కొత్తగూడెం
నర్తకి మహబూబ్‌నగర్
కవిత 70mm (గోదావరిఖని)

అడ్వాన్సుబుకింగ్ :- సుదర్శన్ 35 ఎంఎం లో రోజు ఉ. 11 గం.ల నుండి మ. 12 గం.లవరకు & సా. 4నుండి 5 గం.ల వరకున్నూ గలదు.
నైజాం : సురేష్ ఫిలింస్ డిస్ట్రిబ్యూటర్స్

విజయవంతమైన 2వ వారం



కిశోర్ 2-15 రాజేశ్వర్ 6-00 9-00
సూర్య అరేంజ్ (ఉదయం 11 గం.కు)
రాజ్యలక్ష్మి ఉప్పల్ 11-30 2-30 6-30 9-30
రాజా డీలక్స్ (ఉదయం 11 గం.కు)
సునీల్ & జెమిని ఎ/సి వరంగల్ (ఉదయం ఆటలు)
విజయ విశాఖపట్నం
వెంకటేశ్వర కరీంనగర్
శ్రీనివాస జగిత్యాల
వాణి జగిత్యాల (ఉదయం ఆటలు)
లక్ష్మి & భాస్కర్ నల్గొండ
దుర్గకళామందిర్ (కొత్తగూడెం)
వెంకటేశ్వర (మిర్యాలగూడ)
— పద్మాలయా స్టుడియోస్ ద్వారా విడుదల

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో ప్రదర్శింపబడుతున్నది.
ప్రేమ, ఉద్వేగం, అలలతో మిమ్ము సమ్మోహితులను చేసేందుకు డాన్సింగ్ 'గోవిందా' అందాల సుందరి "అనూరాధా పటేల్‌తో పాటు" టికుతల్వానియా. (యేజో హై జిందగీ ఫేమ్) నటించిన గగుర్పాటు గొల్పించే క్రైమ్ చిత్రం.

"డ్యూటీ"

జాకీష్ షేడ్, షేరీ ప్రసన్నతలతో
నేడు 4 ఆటలు

జమురుద్ (ఏ/సి) 11-45, 3-00, 6-00, 9-00
అజంతా ఆశా 11-30, 2-30, 6-00, 9-00
శ్యామ్ (ఏ/సి) 12-30, 3-30, 6-45, 9-45
కమల్ (వాడర్‌హాల్) 12-30, 3-15, 6-45, 9-45
విమల్ 70ఎంఎం (దిలాసనగర్) 11-45, 3-00, 6-00, 9-00
ప్రభాత్ 70 ఎంఎం (ఏ/సి) (రేపటి నుండి ఉ॥ 11-15 గం॥ కు)
అడ్వాన్స్ బుకింగ్ మున్నంగా సాగుతోంది. ఉ॥ 11 నుండి 1గం॥ మరియు సా॥ 4 గం॥ నుండి సా॥6 గం॥
— రాజ్ ఎంటర్ ప్రైజెస్ రిలీజ్

నేడే చూడండి ! నేడే చూడండి !
వీనులవిందైన పాటలతో కూడిన ప్రేమ కథా చిత్రం

నా॥ బాలకృష్ణ, రజనీ
రామకృష్ణ 70 ఎం ఎం (అరేంజ్)
(బ్లో అప్ రెస్సుపై చూసి ఆనందించండి.)
రోజు ఉ. 11-30 గం. కు ఒక ఆట

నేడే చూడండి ! నేడే చూడండి !
గమనిక :- ఈ చిత్రంపై ప్రత్యేక రేడియో కార్యక్రమాన్ని నేటి రాత్రి 9-40 గంటలకు హైదరాబాద్ వివిధ భారతి వాణిజ్య ప్రసార విభాగం నుండి విని ఆనందించగలరు.
గమనిక : * మేనక థియేటరునందు 25 వ రోజు గురువారం నుండి రోజు 4 ఆటలు ఇతర థియేటర్లలో నేడు 4 ఆటలు



దత్త పిక్చర్స్

దేవి 70 ఎం ఎం ఎ/సి హైదరాబాదు 11-30 2-30 6-00 9-00
సురేష్ 70 ఎం ఎం ఎ/సి సీతాఫల్‌మండి 12-00 3-00 6-45 9-45
రామ్ థియేటర్ ఎ/సి లాలాపేట 11-15 2-15 6-00 9-00
సత్యం 70mm ఎ/సి అమీర్‌పేట 11-45 3-00 6-45 9-45
వెంకటాద్రి ఎ/సి దిల్‌సుఖ్‌నగర్
వెంకటేశ 70 ఎం ఎం ఎ/సి హైదరాబాదు ఉదయం 11 గం.లకు
మేనక థియేటర్ లాల్‌దర్వాజ 11-00 2-15 6-00 9-00
మీరా డీలక్స్ ఎ/సి హైదరాబాద్ 11-00 2-15 6-00 9-00
ప్రశాంత్ ఎ/సి సికింద్రాబాద్ ఉదయం 10-30 గం.లకు
రామా టాకీస్ వరంగల్లు
జెమిని ఎ/సి వరంగల్లు ఉదయం ఆటలు
అశోక్ ఎ/సి హన్మకొండ
రాఘవ మహల్ ఖమ్మం
శ్రీ వెంకటేశ్వర థియేటర్ ఖమ్మం
కృష్ణ కళామందిర్ జనగాం
దీప్తి పిక్చర్స్ ఫోన్ : 824405